# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 182 | శుక్రవారం 27-6-2025 | పేజీలు : 12 | వెల-3

నేడు ప్రారంభమైన గోల్కొండ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని.. బోనం సమర్పించారు. అర్చకులు కవితను ఆశీర్వదించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నానని కవిత అన్నారు.

# గోల్కొండలో బోనమెత్తిన కవిత

## అఖండ గోదావరి పరవళ్లు !



**కేంద్ర మంత్రి షెకావత్, చిత్రంలో మంత్రులు పవన్, నిమ్మల**

**రాజమహేంద్రవరంలో డిప్యూటీ సీఎం పవన్, కేంద్ర మంత్రి షెకావత్ శంకుస్థాపన**

అఖండ గోదావరి ప్రాజెక్టు పదేళ్లకు పట్టాలెక్కింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో హేవలాక్ బ్రిడ్జిపై అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ఊరించి ఉసూరు మనిపించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదికి రూ. 94.44 కోట్లతో చేప ట్టనున్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, పుష్కర ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆల యం, గోదావరి కాలువ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు.



## 2 నుంచి జనంలోకి టీడీపీ

- 'ఇంటింటికీ మంచి ప్రభుత్వం'పై సమగ్ర చర్చ
- ప్రజలకు ఏమేం వివరించాలి,ఏడాది విజయాలపై బాబు దిశానిర్దేశం
- జగన్ అరాచక పర్యటనలనూఎండగట్టాలని నిర్ణయం?

## ఆశావహుల్లో సందిగ్ధం



**హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల పండుగపై క్లారిటీ వచ్చింది.**

హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల పండుగపై క్లారిటీ వచ్చింది. మరో మూడు నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే విధంగా హైకోర్టు తీర్పునివ్వడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీల్లో కదలిక మొదలైంది. ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సన్నద్ధమవుతున్నాయి. ఆశావహుల్లో మాత్రం స్థానిక ఎన్నికల్లో పంచాయతీ, పరిషత్‌లకు సంబంధించి ఏ ఎన్నికలను ముందు నిర్వహిస్తారనే సందిగ్ధం ఏర్పడింది. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు ఉండడంతో ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్లితే పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.



## డ్రగ్స్.. క'స్టడీ'

## గంజాయి, డ్రగ్స్ పై యుద్ధం ప్రకటిస్తున్నా




- ప్రజా పోలీసింగ్ తో గంజాయి, డ్రగ్స్ రహిత రాష్టంగా ఏపీ
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డీ-అడిక్షన్ సెంటర్లు
- సెలబ్రిటీలు, ఇన్ ఫ్లూయెన్సర్లు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం చేయాలి
- గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా గుంటూరులో 'డ్రగ్స్ వద్దు బ్రో' వాకథాన్
- వాకథాన్, సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- డ్రగ్స్, గంజాయిలపై ఫిర్యాదులకు వాట్సప్, టోల్ ఫ్రీ నెంబర్లను ఆవిష్కరించిన సీఎం

# మాదక ద్రవ్యాలు విక్రయిస్తే ఆస్తుల జప్తు

**అమరావతిచీఫ్ బ్యూరో, జూన్ 26: పల్లె వెలుగు** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినదించింది. డ్రగ్స్, గంజాయిపై యుద్ధం ప్రకటిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ యుద్ధానికి ఎవరైనా అడ్డువస్తే తొక్కుకుంటూ వెళ్తామని హెచ్చరించారు. గుంటూరులో ఫీవర్ ఆస్పత్రి జంక్షన్ నుంచి మిర్చి దాబా వరకు గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో బ్యానర్ పట్టుకుని సీఎం నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేసి... సమాజాన్ని పీడిస్తున్న మాఫియాను తరిమేద్దామని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే ఆస్తుల జప్తే ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. "అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతున్నాం. ప్రపంచంతో పోటీ పడాల్సి ఉంది. ఈ తరహా సమస్యలు పెరిగితే ఇబ్బందులు వస్తాయి. గంజాయి రవాణ, సాగు చేసే వారికి అల్టిమేటం జారీ చేస్తున్నా. సాగుచేసినా, బయట నుంచి తీసుకువచ్చి విక్రయించినా సహించేది లేదు. ఏజెన్సీ ఏరియాలో గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయాలు చూపాం. ఇంకా అదే పని చేస్తామంటే చూస్తూ ఊరుకోం. టెక్నాలజీతో డ్రోన్లు వినియోగించి నేర నియంత్రణ చేస్తున్నాం, సీసీటీవీ కెమెరాలతో నేరాలు జరక్కుండా చూస్తున్నాం. కేసులు పెట్టడమే కాదు.. గంజాయి, డ్రగ్స్ విక్రయించిన వారి ఆస్తులు కూడా జప్తు చేస్తాం. జప్తు చేసిన ఆస్తుల నుంచి వచ్చిన ఆదాయంతో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు.. అవగాహన కల్పించేందుకు వినియోగిస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రగ్స్, గంజాయి సమస్య కూటమికి వారసత్వంగా వచ్చింది గత ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చంద్రబాబు గుర్తు చేశారు. "వైసీపీ హయాంలో డ్రగ్స్ కు నిలయంగా రాష్ట్రం మారిపోయింది. విశాఖ కేంద్రంగా గంజాయి రవాణా చేశారు. ఆంధ్రా బ్రాండ్‌ను దెబ్బ తీశారు. గత ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాదక ద్రవ్యాల నివారణపై సమీక్ష చేయలేదు. గంజాయి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమమూ చేపట్టలేదు. డ్రగ్స్ గురించి పోరాడితే కేసులు పెట్టారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయి, డ్రగ్స్ సమస్య కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. కష్టనష్టాలను ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యతను తీసుకున్నాం. రాజకీయాల్లో ఉండే వ్యక్తులు ఆదర్శంగా ఉండాలి. కానీ గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లతో మాజీ సీఎం చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు.. పరామర్శిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకుంటే దాన్ని తొలగించి కట్టడి చేస్తాం. గంజాయి విక్రయించేవారిని.. వారికి సహకరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. గంజాయి నిర్మూలనకు ప్రతిపక్షాలూ ముందుకు రావాలి. ప్రజలకు మంచి చేసి ఓట్లు వేయించుకోవాలి. అంతే కానీ.. గంజాయి బ్యాచ్ ను సపోర్టు చేస్తూ తప్పుడు కార్యక్రమాలు చేయొద్దు." అని ముఖ్యమంత్రి హితవు పలికారు. మత్తులో మానవ మృగాలుగా మారుతున్నారు గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యమవుతుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు మనిషి మృగంగా మారతాడు. గంజాయి, డ్రగ్స్ సేవించే వ్యక్తులు సమాజానికి, తల్లితండ్రులకు పెద్ద సమస్యగా మారతారు. పిల్లలు, తల్లులు, చెల్లెళ్ల పైనా దాడులు చేస్తున్నారు. మూడేళ్ల పసికందులపైనా మానవ మృగాల్లా మారి అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వీళ్లను ఎలా క్షమిస్తాం.? ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. 2047కి తెలుగు జాతి నెంబర్ వన్ గా ఉండాలన్నదే నా ఆకాంక్ష. అందుకే ఇప్పటి నుంచే గంజాయి వంటి సమస్యల్ని పరిష్కరించుకుని ముందడుగు వేయాలి." అని సీఎం అన్నారు. మత్తు నుంచి యువతను బయటకు తెస్తాం రాష్ట్రంలో మాదక ద్రవ్యాల బారిన పడిన యువతను బయటకు తెచ్చేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "దేశంలో ఉత్పత్తి అవుతున్న గంజాయిలో ఒడిశా, ఏపీలోనే 50 శాతం సాగు అవుతోంది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయికి కేంద్రంగా విశాఖ ఉండటం అత్యంత బాధాకరం. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంలో 2 శాతాన్ని మాదకద్రవ్యాల నియంత్రణకు ఖర్చు



చేస్తున్నాం. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం పెద్ద ఎత్తున చేస్తున్నాం. విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతిలలో ఎన్డీపీఎస్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెడుతున్నాం. అన్ని జిల్లాల్లోనూ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లు పెట్టాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూడు ప్రాంతాల్లో డీ-అడిక్షన్ సెంటర్లతో పాటు.. రాష్ట్రంలో 56 డీఅడిక్షన్ సెంటర్లు పెడుతున్నాం. గంజాయి నివారణకు ప్రజలూ సహకరించాలి. సెలబ్రిటీలు కూడా వీటికి వ్యతిరేకంగా ప్రజాచైతన్యం కోసం ప్రచారం చేయాలి. కోదాడ వద్ద జరిగిన ఓ ఘటనలో ఓ తల్లిపడిన ఆవేదన చాలా బాధ కలిగించింది." అని చంద్రబాబు అన్నారు.

డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లు మత్తుపదార్థాలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత తీసుకోవడమే కాదని.. దీనికి ప్రజా మద్దతు కూడా అవసరమని చంద్రబాబు అన్నారు. ప్రజా పోలీసింగ్ ద్వారానే డ్రగ్స్, గంజాయిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టగలమని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేసిన ఈగిల్ టాస్క్ ఫోర్సు ఫిర్యాదుల కోసం వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ టోల్ ఫ్రీ, వాట్సప్ నెంబరును ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబరు 1972, వాట్సప్ నెంబరు 8977781972లను సీఎం విడుదల చేశారు. ఈ నెంబర్లకు సమాచారం అందించి డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సీఎం పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నివారణకు పని చేసిన వివిధ వ్యక్తులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు సన్మానించారు.

# డ్రగ్స్.. క'స్టడీ'

**ఎండీఎంఏ కేసులో బయటపడిన నిజాలు**

**ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు**

**ఢిల్లీ-విజయవాడ డ్రగ్స్ సరఫరా చేసింది వీరే..**

**నిందితులతో తరచూ మాట్లాడుతున్న 50 మంది**

**అంతా కృష్ణా, గుంటూరు జిల్లాల విద్యార్థులే..**

**విద్యార్థులు, తల్లిదండ్రులకు పోలీసుల పిలుపులు**

ఢిల్లీ నుంచి విజయవాడకు ఎండీఎంఏ డ్రగ్‌ను తీసుకొచ్చిన కేసులో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 50 మంది విద్యార్థుల పేర్లు బయటకొస్తున్నాయి. ఈ కేసులో మొత్తం ఐదుగురిని టాస్క్‌ఫోర్స్, పటమట పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, నిందితుల సెల్‌ఫోన్లను విశ్లేషించగా, విద్యార్థుల జాతకాలు బయటపడ్డాయి. ఈ విద్యార్థులంతా వివిధ కళాశాలల్లో చదువుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు వారందరినీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించాలని నిర్ణయించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులనూ పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని భావిస్తున్నారు.

**ఆ ముగ్గురే..** ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు ఈ డ్రగ్‌ను రప్పించుకుని, అక్కడి నుంచి నగరానికి తీసుకొస్తున్న తిరుమలశెట్టి జీవన్‌కుమార్, బొంతు నితీష్‌కుమార్, తూలిమెల్లి తరుణ్‌ప్రసాద్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారికి ఢిల్లీలోని నోయిడాకు చెందిన రింకీ ఈ సరుకును పార్శిల్ చేస్తున్నాడని నిర్ధారణైంది. ఈ ముగ్గురు నిందితుల్లో జీవన్‌కుమార్ ఎండీఎంఏను రప్పించడంలో కీలకంగా వ్యవహరించాడు. పామర్రుకు చెందిన మనోహర్ అనే యువకుడు ఈ ఎండీఎంఏ రుచిని తనకు చూపించినట్టు జీవన్‌కుమార్ అంగీకరించాడు. దీంతో మనోహర్‌తో పాటు మరో నిందితుడిని కొద్దిరోజుల క్రితం పటమట పోలీసులు అరెస్టు చేశారు.

**విద్యార్థులే టార్గెట్‌గా..** విద్యార్థులే టార్గెట్‌గా జీవన్‌కుమార్ ఎండీఎంఏ డ్రగ్‌ను విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. తొలివిడతలో అరెస్టైన ముగ్గురు నిందితుల్లో తరుణ్‌ప్రసాద్ పెనమలూరు మండలం గంగూరులో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. ఈ ముగ్గురు నిందితుల సెల్‌ఫోన్లను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో విశ్లేషించారు. వారి సీడీఆర్ (కాల్ డేటా రికార్డు)ను పరిశీలించారు. ఈ ముగ్గురికి తరచూ 50 నెంబర్ల నుంచి ఫోన్లు రావడం, వెళ్లడం జరిగినట్టు గుర్తించారు. ఈ 50 నెంబర్లు ఎవరి పేర్ల మీద ఉన్నాయో పోలీసులు కూపీ లాగారు. వారంతా వివిధ కళాశాల్లో చదువుతున్నారని తేలింది. అందులో కొంతమంది ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో, మరికొంతమంది ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో చదువుతున్నట్టు గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ జాబితాను సిద్ధం చేశారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిచి కౌన్సెలింగ్ చేయాలని భావిస్తున్నారు. ఈ విద్యార్థులంతా ఏడాదిగా ఈ ముగ్గురు నిందితులతో సంభాషిస్తున్నట్టు సమాచారం. తల్లిదండ్రులు ఇచ్చే రూ.100, రూ.200తో ఈ ఎండీఎంఏ కొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా, ఆ విద్యార్థులంతా ఏయే కళాశాలల్లో చదువుతున్నారో తెలుసుకుని వాటి యాజమాన్యాలకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది.

# 2 నుంచి జనంలోకి టీడీపీ

తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం (29) జరుగనుంది. వచ్చే నెల 2 నుంచి 'ఇంటింటికీ మంచి ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ ప్రజల్లోకి వెళ్లాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం విదితమే. ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలి.. ప్రజలకు ఏమేం వివరించాలన్న అంశాలను చర్చించడంతోపాటు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నమోదు చేసిన విజయాలపై సదరు సమావేశంలో అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. ఇందులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పొలిట్‌బ్యూరో సభ్యులు పాల్గొననున్నారు. ఏడాది పాలనపై 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఇప్పటికే కూటమి పార్టీలతో భారీ సమావేశం ఏర్పాటు చేశారు. మరోవైపు జూలై 2 నుంచి టీడీపీ శ్రేణులన్నీ ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తారని అధిష్ఠానం ఇప్పటికే ప్రకటించింది. పింఛన్ల పెంపు, తల్లికి వందనం కింద ఇంట్లోని ప్రతి బిడ్డకూ డబ్బులు వేయడం, అన్నదాతా సుఖీభవ, దీపం-2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే.. వైసీపీ హయాంలో విధ్వంసానికి గురైన రాజధాని అమరావతిని గాడినపెట్టడం, పోలవరం పనులను వేగవంతం చేయడం, ఏడాదిలోనే రాష్ట్రానికి సుమారు 9.50 లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకురావడం వంటి అభివృద్ధి కార్యక్రమాలనూ చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఈ విషయాలన్నింటినీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులకు చంద్రబాబు మార్గనిర్దేశం చేస్తారు. మరోవైపు.. కూటమి ఏడాది పాలనపై వైసీపీ కూడా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' పేరుతో కార్యక్రమం చేపట్టనుంది. ఈ నేపథ్యంలో వైసీపీని ప్రజలు ఛీకొట్టినా ఆ పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలనూ ప్రజలకు వివరించాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది. తెనాలిలో గంజాయి బ్యాచ్‌కు జగన్ పరామర్శ, పొదిలిలో పొగాకు రైతుల పరామర్శ పేరుతో వేల మందితో జనంపైనే దండయాత్ర చేయడం, మహిళలపై రాళ్ల దాడులు, సత్తెనపల్లిలో బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ముగ్గురి ప్రాణాలు పోవడానికి కారణమైన మాజీ సీఎం తీరును ఎండగట్టాలని యోచిస్తోంది. ఈ అంశాలపై విస్తృతస్థాయి భేటీలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# ఆశావహుల్లో సందిగ్ధం

గతంలో ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహించే విధంగా సన్నాహేలు మొదలుపెట్టింది. అధికారులు, సిబ్బందికి ఎన్నికలపై శిక్షణ కూడా ఇచ్చారు. బ్యాలెట్ పేపర్లు, ఓటర్ జాబితాలను సిద్ధం చేశారు. కానీ కులగణన ప్రక్రియతో నిలిచిపోయింది. గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 18 నెలలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవీ కాలం ముగిసి సంవత్సరం గడిచిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం ఏ ఎన్నికల వైపు ముందడుగు వేస్తుందనే దానిపై ఆశావహుల్లో ఆసక్తి నెలకొంది.

**ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధం** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, జడ్పీటీసీలు ఎంపీటీసీల ఎన్నికల్లో దేనికి ముందు నోటిఫికేషన్ వచ్చినా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. గతంలోనే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలు, గుర్తులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సైతం సిద్ధం చేశారు. సిబ్బందిని గుర్తించి వివరాలు ఎన్నికల కమిషన్‌కు పంపించారు. దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో 260 సర్పంచులు, 2268 వార్డు సభ్యులు, 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 3,46,259 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,67,686 మంది, మహిళలు 1,78,553 మంది ఉన్నారు.

**జిల్లాలో ప్రధాన పార్టీల దృష్టి..** రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకునే విధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు దృష్టి పెట్టాయి. జిల్లాలో ప్రధానంగా ఉన్న సిరిసిల్ల, వేములవాడ శాసనసభ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉండడంతో స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం పెరగనుంది. వేములవాడ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. దీంతో రెండు నియోజకవర్గాల్లో స్థానిక ఎన్నికలు పోటాపోటీగానే ఉంటాయని భావిస్తున్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కూడా ఉండడంతో ఎక్కువ స్థానిక సీట్లు గెలుచుకోవాలని ఆరాటపడుతున్నారు. రెండు నియోజకవర్గాల్లో విభిన్నమైన పరిస్థితులు ఉండడంతో ఫలితాలు ఏలా రాబోతాయనే ఆసక్తి గ్రామీణ ఓటర్లలో నెలకొంది.

# అఖండ గోదావరి పరవళ్లు !

కేంద్ర మం త్రి షెకావత్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు దేశంలోనే ప్రఖ్యాత టూరిజం స్పాట్ అవుతుందన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లా డుతూ 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తు న్నామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరం తూర్పు పర్యాటకానికి సింహద్వారమన్నారు. అటువంటి నగర వైభవాన్ని ప్రపంచవ్యాప్తం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం శుభపరిణామన్నారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

**సైన్స్ మ్యూజియానికి జ్ఞానానంద పేరు !** బొమ్మూరు సైన్స్ మ్యూజియానికి శ్రీ స్వామి జ్ఞానానంద పేరు పరిగణ నలో ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కేంద్ర మంత్రి షెకావత్‌తో కలిసి ఆయన గురువారం సైన్స్ మ్యూజియం ప్రారంభించారు. నీటి వనరుల గ్యాలరీ, ఫన్‌ఫర్ సైన్స్ గ్యాలరీ, తారా మండలం, ఇన్నోవేషన్ హబ్, 75 ఏళ్లలో సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్, యాక్టివిటీ హాల్ తదితర విశేషాలను 45 నిమిషాలపాటు తిలకించారు. పాలకోడేరు మండలం గొరగనమూడిలో జన్మించి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణ లు చేసి అత్యున్నత పురస్కారాలు అందుకొన్న భౌతిక శాస్త్రవేత్త శ్రీ స్వామి జ్ఞానానంద పేరును ఈ కేంద్రానికి పెట్టడానికి పరిగణనలో ఉందని పవన్ చెప్పారు.

ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బుచ్చయ్యచౌదరి, మద్దిపాటి వెంకట్రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, చిర్రి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఎవరీ జ్ఞానానంద స్వామి జ్ఞానానంద 1896 డిసెంబరు 5న గొరగనమూడిలో జన్మించారు. తత్వవేత్తగా, అణుశాస్త్రవేత్తగా విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించారు. ఆయన అసలు పేరు లక్ష్మీనరసింహరాజు. 1917లో ఇల్లు విడిచి పెట్టారు. అనేక ప్రాంతాల్లో తిరిగి యోగాభ్యాసం, ఆధ్యాత్మిక సాధన చేశారు. గణితం, భౌతిక శాస్త్రాల్లో పీహెచ్‌డీ పట్టాలు పొందారు. 1927లో జర్మనీ వెళ్లి అక్కడవిజ్ఞాన శాస్త్రవేత్తగా పేరు తెచ్చుకున్నారు. పరమాణు భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. విదేశీ యూనివర్సిటీల నుంచి అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు.

అప్పటి ప్రధాని నెహ్రూ కోరిక మేరకు స్వదేశానికి వచ్చి ఢిల్లీలోని జాతీయ భౌతిక ప్రయోగశాలలో పరమాణు శాస్త్ర ఎలక్ట్రానిక్స్ విభాగంలో సీనియర్ సైంటిఫిక్ అధికారిగా సేవలందించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాన్ని స్థాపించారు. శేష జీవితాన్ని హిమాలయాల్లో గడిపి 1969లో కన్నుమూశారు. స్వామి జ్ఞానానంద పేరు మీద ఆయన సోదరుని కుమారుడు భూపతిరాజు రామరాజు, కృష్ణవర్మరాజు గొరగనమూడిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వామి జ్ఞానానంద వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు తోడూ నీడగా నిలుస్తున్నారు.

ఈ క్రమంలో బొమ్మూరులో ఏర్పాటుచేసిన సైన్స్ మ్యూజియానికి స్వామి జ్ఞానానంద పేరును డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రతిపాదించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పక్షాన నిలవడం ఖాయం...

**పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 26 :** త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ఓడించి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని లికాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు,కార్మికులు,విద్యార్థులు,మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని %దీ=ూ% పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యం అని అన్నారు.అందుకే బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు,6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు.ప్రజలలో కెసిఆర్ పట్ల,బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు.ఎన్నికలలో నాయకులు,కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వివరించారు.ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు...

# ప్రజాస్వామికవాదులారా... బుద్ధిజీవులారా... ఆదివాసులను కాపాడుకోవడం ప్రజలందరి భాద్యత.

**జంతు పులుల కోసమా ? మానవ పులుల కోసమా?**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగుజూన్ 26 :**

ఆదివాసి ప్రజల హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ ఉద్యమానికి నాయకత్వం వహించి అమరజీవిగా ఆదివాసుల ఉద్యమ స్ఫూర్తిగా ఉన్న కొంరంభీం పేరుతో ఏర్పాటైన జిల్లాలోని సుమారు 339 గ్రామాలను, ప్రజలను ఖాళీ చేయించాలని తెచ్చిన జీ.వో. నెం. 49 తేదీ. 05.05.2025ని రద్దు చేయాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ జీవో ఉద్దేశ్యం జంతుపులుల కోసం కాదు అనేది వాస్తవం. ఇది మానవ పులులైన మోడీ, అమిత్ షా మానసపుత్రులైన అదాని, అంబాని మరియు కార్పోరేట్ సంస్థల కోసమే అనేది అందరూ గమనించాలి. వేల సంవత్సరాలుగా అడవిని, అడవిలోని అన్ని రకాల జంతువులను కాపాడుతూ సహజీవనం చేస్తున్న మూలవాసులను అడవికి దూరం చేసి, వారి జీవనాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను మరీ ముఖ్యంగా అటవీ సంపదను కొల్లగొట్టడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలలో 3 జిల్లాలు పూర్తిగా కనుమరుగవుతాయి. కొమరంభీం జిల్లా, ములుగు జిల్లా, భద్రాద్రి జిల్లాలు తెలంగాణ చిత్రపటంలో ఇక కనపడవు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల్లో సుమారు 10 నియోజకవర్గాలు రానున్న రోజుల్లో వాటి ఊసే ఉండదు. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు, చెరువులు, నదులు, కొండలు, గుట్టలు మెదలగు వాటిని సర్వనాశనం చేసిన దోపిడీదారులు ఇక భారత రాజ్యాంగంలోని 5, 6వ షెడ్యూల్ ప్రాంతాలను, సంపదను దొంగిలించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారు. ఇందుకోసం జంతు సంరక్షణ, పర్యావరణం పేర్లతో ఈ దేశ మూలవాసులైన ఆదివాసులను అడవి నుండి వెల్లగొట్టడానికి పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో చిత్ర హింసలకు గురిచేస్తూ చంపుతున్నారు. టైగర్ ఫారెస్ట్ కారిడార్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని సిర్పూర్ %ఖ%. వాంకిడి, జైనూర్, కెరమేరి, ఆసిఫాబాద్, రెబ్బన, కాగజ్నగర్, నార్నూర్, సిర్పూర్ (%ు%), చింతల మానపల్లి, గాజుగూడ, బెజ్జూర్, లింగాపూర్, పెంచికలపేట మొదలగు మండలాల ప్రజలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న అన్ని రకాల ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే ఈ అనాలోచిత నిర్ణయాల పట్ల ఐక్య రాజ్యసమితి నిపుణులు మరియు మానవహక్కుల విభాగం భారత ప్రభుత్వానికి ఈ ప్రయత్నాలు మానుకోవాలని విజ్ఞప్తి చేసింది. అడవిలోని సంపదకు, మొత్తం భూభాగానికి హక్కుదారులు మూలవాసులైన ఆదివాసులే అని భారత రాజ్యాంగం చెప్తున్నది. ఐక్యరాజ్య సమితి కూడా ఇదే విషయాన్ని పదేపదే గుర్తు చేస్తున్నది.

# వైసీపీ నేత కాకాణికి ముగిసిన కస్టడీ

సర్వేపల్లి రిజర్వాయర్‌లో జరిగిన అక్రమ గ్రావెల్ తవ్వకాలకు సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు రోజుల సిట్ కస్టడీ నేటితో ముగిసింది. ఈ సందర్భంగా సిట్ అధికారులు ఆయనను కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో విచారించారు. అయితే, రెండో రోజు విచారణలోనూ ఆయన సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. సిట్ విచారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, అధికారులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా రెండో అదనపు కోర్టు ముందు హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు. కాగా, కస్టడీ మొదటి రోజున కూడా సిట్ అధికారులు దాదాపు 30 ప్రశ్నలు సంధించినప్పటికీ, వాటిలో ఏ ఒక్క ప్రశ్నకు కూడా కాకాణి సమాధానం చెప్పలేదని సమాచారం. గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు కోసం సిట్ అధికారులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు.

# దోమల నిర్మూలనతోనే వ్యాధులు దూరం.





**మహానంది, పల్లె వెలుగు** దోమల నిర్మూలనతోనే వ్యాధులు దూరం అవుతాయని జిల్లా సంచార చికిత్స ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురంలో మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా నివారణ మనందరి బాధ్యత అని,అనాఫిలిస్ అనే ఆడ దోమలు కుట్టడం వల్ల మలేరియా జ్వరాలు వస్తాయని అన్నారు. వ్యాధి సోకిన వారికి వణుకుతో కూడిన తీవ్రమైన చలి జ్వరం, వాంతులు, చెమటలు పోయుట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లక్షణాలు ఉంటాయన్నారు. ఎవరైనా జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇంటి పరిసల్లో ఉన్న కొబ్బరి బొండాలు, డబ్బాలు, పాత సామానులలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు, షుగర్ వ్యాధిగ్రస్తులకు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఏఎం రమేష్ బాబు,సిహెచ్ఓ నాగలక్ష్మి, పి హెచ్ ఎన్ మాధవి, ఎంఎల్ హెచ్పి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల ను అమలు చేయాలి. సీఐటీయు.




## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలి.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరుతూ 2వ రోజు కళ్ళకు నల్ల గంతలు నిరసన దీక్షను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, పి. వెంకటలింగం, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, సీనియర్ నాయకులు కృష్ణయ్య, ఆదాము,మురళి,సతీష్,లతో పాటు 100మంది కి పైగా కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటలింగం లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకో వాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# శ్రీశైలంలో వర్షం కారణంగా స్వర్ణ రథోత్సవం నిలుపుదల చేసిన అధికారులు



## స్వర్ణరథా మండపంలోనే పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు పూజలో పాల్గొన్న ఏ.ఈ.ఓ. హరిదాస్



**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు జరగవలసిన స్వర్ణ రథోత్సవం వర్షం కారణంగా నిలుపుదల చేయబడింది ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఏఈఓ హరిదాస్ స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించి అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు స్వర్ణరథాన్ని ఆలయ ఎదురుగల గంగాధర మండపం లోనే పూజలు నిర్వహించారు, కోలాటాలు,గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు,భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం పూజలో పాల్గొన్నారు ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.....

## బదిలీ పై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయులు సి. అబ్దుల్ అజీజ్ ను ఘనం గా సన్మానించిన ఉపాధ్యాయ బృందం.

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిరొమని అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయ బృందం, బదిలీ పై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయులు సి. అబ్దుల్ అజీజ్ ను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కలిముల్లాహ, అఫ్జల్ బాష మాట్లాడుతూ అబ్దుల్ అజీజ్ కృషి తొ ప్రాథమికున్నత ఉర్దూ పాఠశాల, ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ అయిందని తెలుపారు. ఉర్దూ విద్యార్థుల విద్య భవిష్యత్తు ను తీర్చ దిద్దుట కు ఎల్లప్పుడు ముందు ఉండే అబ్దుల్ అజీజ్ లాంటి ఉత్తమ ఉపాధ్యాయడు 8 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి, పాఠశాల ను జిల్లా స్థాయి లో మోడల్ స్కూల్ గా తీర్చ దిద్ది, డ్రాప్ అవుట్ విద్యార్థుల ను ఉన్నత విద్య అభ్యసించుటకు పాఠశాల ను ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ చేయుటకు అబ్దుల్ అజీజ్ చేసిన కృషి నీ విద్యార్థుల, గ్రామస్తులు మరవకుడదని తెలిపారు. ఉపాధ్యాయులు సూభ్హన్, అనీస్, సురేష్ మాట్లాడుతూ అబ్దుల్ అజీజ్ ఎల్లప్పుడు, ఉర్దూ భాష అభివృద్ధి కి, ఉర్దూ విద్యార్థులకు గుణాత్మక విద్యా అందించటకు, కృషి చేస్తూ ఉంటారన్నారు.. అబ్దుల్ అజీజ్ చేసిన కృషి వల్లే ఉన్నత పాఠశాల గా అప్గ్రేడైన ఈ పాఠశాల లో బదిలీ పై తమకు అవకాశం వచ్చిందని తెలిపారు.. ప్రధాన ఉపాధ్యయరాలు సారా సిరొమని మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యా అందిస్తూ, అబ్దుల్ అజీజ్ సూచనల తొ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తొ ముందుకు వెళ్తామని తెలుపారు.. తదనంతరం అబ్దుల్ అజీజ్ ను ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు ఘనం గా సన్మానించారు.. మరియు ప్రమోషన్ పొందిన అఖిల బాను ను ఉపాధ్యాయులు ఘనం గా సన్మానించారు. సన్మాన గ్రహీత అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన, విద్యార్థుల విద్యా భవిష్యత్తు కోసం, పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ ఉర్దూ స్కూల్ ప్రధాన ఉపాధ్యయరాలు రమీజ బి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 26 :** ప్రజలు అనా రోగ్యాల పాలు కాకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా చర్యలు చేపడుతూ ఉంది. ప్రత్యేకించి ఈ వర్షాకాలం సీజన్లలో మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రభుత్వం వైద్య సిబ్బందిని ప్రోత్సహించి చర్యలు చేపట్టాలని అంటూ ఆదేశిస్తూ ఉంది. ఏడాది ఏప్రిల్ నెలలో నంద్యాల జిల్లాలో 60 మంది హెల్త్ అసిస్టెంట్ లను ప్రత్యేకంగా నియ మించారు. వీరంతా గ్రామాలలో పర్యటించి డెంగు మలేరియా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. బండి ఆత్మకూర్ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొత్తగా నియమితులైన ఆరోగ్య కార్యకర్తలు చక్రవర్తి మోహన్ నాయకులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా మలేరియా అధికారులు ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి గత రెండు రోజులుగా కొత్తకోట కాలనీలో పర్యటిస్తూ ఉన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జూన్ నెల నుండి మలేరియా వ్యాధి ఉధృతం అయ్యే అవకాశం ఉంది కనుక ఈ విషయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని చెబుతూ ఉన్నారు. మలేరియా పరాన జీవి ద్వారా వస్తుందని జోరం తలనొప్పి వికారం వాంతులు కండరాల నొప్పులు లాంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. డెంగ్యూ వైరస్ ద్వారా వస్తుందని ఇది ఏడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. అధిక జ్వరం తీవ్రమైన తలనొప్పి కంటి వెనుక నొప్పి కీళ్లు కండరాలను నొప్పులు వికారం వాంతులు చర్మంపై దద్దుర్లు అలసటలాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. మలేరియా దోమలు రాత్రిపూట చురుకుగా ఉంటాయని డెంగ్యూ దోమలు పగటిపూట చురుకుగా ఉంటాయని అన్నారు. ఇళ్ళ ముందర నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతంలో వేస్ట్ ఆయిల్ ను చల్లు కోవాలని దీనివల్ల లార్వా చనిపోతుందని అన్నారు. ఆదర్శ పాఠశాల కస్తూరిబా పాఠశాలతో పాటు బీసీ హాస్టల్ లలో ఆల్ఫా సైఫర్ మెత్రిన్ ( ఏసిఎం) పౌడరును నీటిలో కలిపి పిచికారి చేసే పనులను చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాల పాలు కాకుండా ఉంటారని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఇళ్ళ ముందర పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పు కోవాలని ఆరోగ్య కార్యకర్తలు సూచిస్తున్నారు.

## రెండు గ్రామాలలో గొర్రెలు నట్టల నివారణ కార్యక్రమం.



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 26:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి బండి ఆత్మకూరు గ్రామాలలో గురువారం ఉచిత సామూహిక గొర్రెల మరియు మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందులు తాగించడం వల్ల గొర్రె పిల్లలలో మరణాలను నివారించవచ్చునని అన్నారు. పుట్టిన పిల్లలు అధిక బరువుతో జన్మిస్తాయని జీవాలలో పాలు మాంసం ఉన్ని దిగుబడి పెరగడంతో పాటు ఆరోగ్యంగా దృఢంగా, చురుకుగా ఉండి వ్యాధిని తట్టుకునే సామర్థ్యాన్ని పొందుతాయని రైతులకు వివరించారు. నేలకు దగ్గరగా మేత మేయడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుందని అన్నారు. మేత లభ్యం కానప్పుడు పోషకాల లోపం ఏర్పడినప్పుడు వానాకాలం అంటు వ్యాధుల ప్రబలిన సమయంలో ఈ పరాన్ని జీవుల బెడద అధికంగా ఉంటుందని అన్నారు. దీన్ని నివారించేందుకుగాను ముందు జాగ్రత్త చర్యగా నట్టాల నివారణ కార్యక్రమాలను గ్రామాలలో చేపడుతూ ఉన్నామని, వారం రోజులపాటు ఉచితంగా నిర్వహించే ఈ నట్టల నివారణ కార్యక్రమాలను రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అనూష జోష్నా దేవి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయరాలుకు సన్మానం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్ .** నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయరాలు లక్ష్మి బదిలీపై వెళుతున్న సందర్భముగా ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ చాపిరేవుల గ్రామంలో సుమారు ఐదు సంవత్సరాలు విధులు నిర్మించి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన నిర్వహించారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాపూజీ నగర్ పాఠశాలకు బదిలీ అయినట్లు తెలిపారు. బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయరాలు లక్ష్మికి పూల గజమాలతో, దుశ్శాల్వతో ,మెమోటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, బి మహాలక్ష్మి, డి ప్రమోదిని, ఆర్ జి ప్రమీలాదేవి, కె సుభద్రమ్మ, కె రమాదేవి, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాది మంచి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటా,

# మీ అభివృద్ధి నిధుల కొరత లేదు,





**మీరు విభిన్న ప్రతిభావంతులు, ఎవరికీ తక్కువ కాదు.**

**రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగుల ప్రత్యేక క్యాంప్ నంద్యాలలోనే**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దివ్యాంగులకు మేలుచేస్తా.**

**దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిభిరంకు విశేష స్పందన**

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. జూన్ 26. పల్లె వెలుగు ):సమాజంలో అందరికి సమానంగా గౌరవంగా, ధైర్యంగా దివ్యాంగులు ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నాయని, ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని, మీరు విభిన్న ప్రతిభా వంతులు ఎవరికీ తక్కువ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో జిల్లాలోని దివ్యాంగులకు మేలు చేస్తానని, రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగులు, వృద్ధుల ప్రత్యేక శిభిరాలు నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించి, వారికి అవసరమైన పరికరాలు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని మాది మంచి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల మున్సిపల్ టౌన్ హల్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన %ూణ×ూ% పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ూూ×వీజూ%) సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరంను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో, యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు తాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరాలు మంజూరు చేయించడం జరిగిందని, గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో దివ్యాంగులను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలోనే దివ్యాంగులకు మూడు వేల పెన్షన్ ఆరువేల రూపాయలు చేసి ఆధుకున్నారని అన్నారు. అర్హులు ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఈ శిబిరాలు నంద్యాల జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించి, అర్హులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి %ూణ×ూ% పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు బ్యాటరీ ఆధారిత మోటారు ట్రై సైకిల్, చేతితో నడిపే ట్రై సైకిల్, వీల్ చైర్, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్, కృతిమ అవయవాలు అందజేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహాయ, సహకారం నంద్యాల పార్లమెంట్ ప్రజలపై ఉందని వారి ప్రోత్సాహంతో జిల్లా ప్రజలకు మేలు చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ఎ డి ఎ పాతిమా, సూపరెంటెండెంట్ సాల్మన్, నంద్యాల ఎం పి డి ఓ సుగుణ శ్రీ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్. జి. రవికృష్ణ, అధ్యక్షులు ఎం పి వి రమణయ్య, వికలాంగుల ఉద్యోగ సంఘం నాయకులు చంద్రశేఖర్, జపారుద్దిన్, డి ఆర్ డబ్ల్యు ఎ అధ్యక్షులు డి పి మస్తాన్, సుబ్బారావు, తదితర దివ్యాంగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. నంద్యాల, గోస్పాడు మండలాలతో పాటు, నంద్యాల పట్టణంలోని వందలాది మంది దివ్యాంగులు, వృద్ధులు ఈ శిబిరంలో పాల్గొని వారికి అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు అందించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సీ క్యాడేట్స్ 25 మంది విద్యార్థులు వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించారు.





## బీసీ హెచ్ డబ్ల్యూఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా సత్యనారాయణ రాజు ఎన్నిక



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో బిసి సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం జిల్లా ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి నగరం లోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సత్యనారాయణ రాజు మాట్లాడుతూ జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా వసతి గృహ సంక్షేమాధికారులందరూ ఐకమత్యంగా విధులు నిర్వహించాలన్నారు సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, బిసి సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమాధికారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఏ సంక్షేమ అధికారికైనా సమస్య వచ్చిన సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అందరికీ అందుబాటులో ఉంటుందని ఉన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా మూడోసారి ఎన్నుకున్నందుకు జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## బావిలో వ్యక్తి మృతదేహం.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డి అనుమానాస్పద స్థితిలో బావిలో శవమై కనిపించారు. గురువారం తెల్లవారుజామున అయ్యలూరుకు వెళ్లే రహదారిలోని చర్చి సమీపాన బావిలో మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే వారు అక్కడి చేరుకొని, మహానంది పోలీసులకు సమాచారం అందజేశారు. మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని స్థానికుల సాయంతో బయటకి తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా.

**ఎంపీ బైరెడ్డి శబరి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డ్ కమిటి.**

నంద్యాల . జూన్ 26. (నంది పత్రిక ) నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి పేర్కొన్నారు.ఎంపీ బైరెడ్డి కార్యాలయంలో ఇటీవల మార్కెట్ యార్డ్ కమిటి నూతన కార్యవర్గం సభ్యులు కలిశారు.నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు, వైస్ చైర్మన్ రంగ ప్రసాద్,డైరెక్టర్లు పిట్టల మదార్,స్వామి నాయక్,రవి,నూర్ భాష తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మీపై నమ్మకం ఉంచి మంచి పదవులు ఇచ్చారన్నారు.మార్కెట్ యార్డ్ అంటేనే రైతుల యార్డ్ అన్నారు.రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# కొణిదెల గ్రామంలో రూ. 50 లక్షల తో 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన



**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో గ్రామంలో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం**

నందికొట్కూరు/నంద్యాల, జూన్ 26 పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజల యొక్క అవసరాలు, ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పథకాలను అమలుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.గురువారం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులు రూ.50 లక్షలతో 90వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎంపీ శబరి, నందికొట్కూరు రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు జయ సూర్య, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొని భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన 90 వేల లీటర్ల తాగునీటి ట్యాంకుకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమానికి మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రిలు చక్కటి ప్రణాళికలతో గ్రామస్థాయి వరకు పథకాలను అమలు చేసేలా అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మన జిల్లాలో చేసుకున్నాం. ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెరగాలి, ఉపాధి పెరగాలి, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, గ్రామాలు ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మనము వస్తువులను సమకూర్చుకోవడం ఒక ఎత్తు అయితే, సొంత నిధులతో గ్రామ అవసరాలకు, ప్రజల అవసరాలకు ఇవ్వాలంటే చాలా పెద్ద గొప్ప మనసు ఉండాలి. ఉపముఖ్యమంత్రి వర్యులు తన ఇంటి పేరు ఉన్న గ్రామానికి పెద్ద మనసుతో స్వయంగా తన పేషీ నుంచి ఈ గ్రామంలో 90 వేల లీటర్ల తాగు ట్యాంక్ నిర్మించడానికి సొంత నిధులు కలెక్టర్ గారికి పంపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చాం, టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసి ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా పనిని ప్రారంభించడం జరిగింది. పనిని చాలా నాణ్యతగా చేయాలి, ఇది ఒక మోడల్ గా అందరికీ చూపించాలనీ ఉప ముఖ్యమంత్రి వర్యులు సూచించారని కలెక్టర్ తెలిపారు. నాలుగు నెలల్లో పని పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి సూచించామన్నారు. పని పూర్తయి ప్రారంభోత్సవ సమయంలో ఉపముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా గ్రామస్తులకు అందించే విధంగా కార్యక్రమానికి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. మన జిల్లాలో గత ఏడాది 489 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు చేసుకుని రూ..85 కోట్ల ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎం రోడ్లు పూర్తి చేసుకున్నాం. ఈ సంవత్సరం కూడా సుమారు 100 కోట్ల రూపాయలతో రహదారి కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళుతున్నాం. రూ.10 కోట్ల ఖర్చుతో ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో వాటిని కూడా పూడ్చడం జరిగింది. మనం అమరావతికి కనెక్ట్ కావడానికి చాలా చక్కటి 340 సి జాతీయ రహదారి ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కడా లేని విధంగా జిల్లాలో దాదాపు 9 జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో పాతవి నాలుగు, కొత్తగా ఐదు జాతీయ రహదారులు వస్తున్నాయి. గృహ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, బీసీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. గృహ నిర్మాణాలు ఇంకను పూర్తి చేసుకొని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.కార్యక్రమంలో ఎంపీ శబరి మాట్లాడుతూ... గత ఐదు ఏళ్లలో మన ఊరు, మన నియోజకవర్గం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో మీ అందరికీ తెలుసు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఎప్పుడో ఎన్నికల ముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదల గ్రామానికి వచ్చి ఇక్కడి చెట్టు కింద కూర్చొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తన మాట ప్రకారం సొంత నిధులు రూ.50 లక్షలు గ్రామానికి ఇచ్చారు. రాజకీయాలలో ప్రజా సమస్యలపై స్పందించే ఇలాంటి నాయకులు కావాలి. ప్రజాసేవ చేసే నాయకులు మనకు ఎంతో ముఖ్యం. ఉప ముఖ్యమంత్రి గారు పంపిన నిధులను గ్రామానికి అవసరమైన విధంగా సరైన పనిని కలెక్టర్ గారు మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఇంకను గ్రామానికి అవసరమైన పనులను ప్రణాళిక మేరకు పూర్తి చేసుకునేలా ముందుకు వెళ్తున్నామని ఎంపీ పేర్కొన్నారు.కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో గ్రామానికి విచ్చేసిన సందర్భాన్ని గుర్తు చేయడం జరిగింది. ఇందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి గ్రామ మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని తన అధికారులను ఆదేశించారు. అలాగే ఆనాడు తాను ఇచ్చిన మాట మేరకు గ్రామంలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను వెంటనే జిల్లా కలెక్టర్ కి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇందుకు గ్రామ ప్రజలందరి తరఫున ఉపముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలపై కూడా ప్రాధాన్యత పరంగా పూర్తి చేసుకునేలా ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందరికీ అందజేయడం జరుగుతుంది. ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వడం కూడా జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ... కొణిదల గ్రామంలో ఉపముఖ్యమంత్రి సొంత నిధులతో చేపట్టిన 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ భూమి పూజ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఏదైనా మాట ఇస్తే ఉప ముఖ్యమంత్రి దాన్ని నిలబెట్టుకుంటారు. కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు ఆ పనిని నాణ్యతగా పూర్తి చేసేంతవరకు పర్యవేక్షణ చేస్తారు. గ్రామీణాభివృద్ధిలో గతంలో ఎవ్వరు చేయని విధంగా గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ కొణిదల గ్రామానికి వచ్చి.. తన ఇంటిపేరు ఉన్న గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడానికి సొంత నిధులు రూ.50 లక్షలు ఇవ్వడం ఆయనకు ఉన్న గొప్ప మనసుకు ఉదాహరణ. సాయం చేయడంలో ఆయనకు ఎంతో ఆనందం ఉంది అలాంటివారు చాలా అరుదుగా ఉంటారని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# యువత డ్రగ్స్ బారినపడి జీవితాలను అంధకారం చేసుకోకండి.

## అవగాహన ర్యాలీ నిర్వహించిన రెవెన్యూ సిబ్బంది.

**రుద్రవరం. పల్లె వెలుగు :** యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతంపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేందుకు రుద్రవరం రెవెన్యూ సిబ్బంది గురువారం ర్యాలీని నిర్వహించారు. డ్రగ్స్ మత్తులో పడి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చట్టపరమైన చిక్కుల్లో పడొద్దని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్‌కు బానిసలైతే వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశన మవుతాయని ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను వారు నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. వారితో పాటు గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలిపారు. యువత తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది కోరారు.




## సన్నజీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ.... డిడి రమణయ్య .



**రుద్రవరం.పల్లె వెలుగు :** ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని సన్నజీవాలైన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను నేటి నుండి వేయడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రమణయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం సమీపానగల రమణయ్య అనే రైతు గొర్రెలను ఆయన పరీక్షించి నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్న రైతులు జీవనాభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నట్టల నివారణ మందును అందజేయడం జరుగుతుందన్నారు. దీంతో సన్న జీవాలైనా గొర్రెలు, మేకల ఎదుగుదల పెరిగి జీవాలలో రోగ నిరోధక శక్తి పెరిగి ఎదుగుదల చెందుతుందన్నారు. గురువారం నుండి 15 రోజులపాటు నట్టల నివారణ మందులను జీవాలకు వేయడం జరుగుతుందన్నారు. కనుక ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నట్టల నివారణ మందులను సంవత్సరానికి నాలుగు సార్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి మనో నిరంజన్ ప్రతాప్, ఏ హెచ్ ఏ లు ,గోపాలమిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరంలోని బలిజ పేటకు చెందిన సుబ్రహ్మణ్యం (54) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన సుబ్రహ్మణ్యం మద్యం సేవించడానికి ఇంటిలో డబ్బులు ఇవ్వలేదని గొంతుకు ఉరి వేసుకున్నాడు అన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వేలాడుతున్న అతన్ని కిందకు దించి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## గొర్రెలు మరియు మేకలకు ఉచితనట్టల నివారణ కార్యక్రమం.




**గడివేముల పల్లె వెలుగు దినపత్రి** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో ఉన్న పెసరవాయి గ్రామాలలో గురువారం ఉచిత గొర్రెల మరియు మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు లక్ష్మీదేవి, గ్రామ సర్పంచ్ శేఖర్, పశువైద్య అధికారి డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందులు తాగించడం వల్ల గొర్రె పిల్లలలో మరణాలను నివారించవచ్చునని అన్నారు. పుట్టిన పిల్లలు అధిక బరువుతో జన్మిస్తాయని జీవాలలో పాలు మాంసం ఉన్ని దిగుబడి పెరగడంతో పాటు ఆరోగ్యంగా దృఢంగా, చురుకుగా ఉండి వ్యాధిని తట్టుకునే సామర్థ్యాన్ని పొందుతాయని రైతులకు వివరించారు. నేలకు దగ్గరగా మేత మేయడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుందని అన్నారు. మేత లభ్యం కానప్పుడు పోషకాల లోపం ఏర్పడినప్పుడు వానాకాలం అంటు వ్యాధుల ప్రబలిన సమయంలో ఈ పరాన్ని జీవుల బెడద అధికంగా ఉంటుందని అన్నారు. దీన్ని నివారించేందుకుగాను ముందు జాగ్రత్త చర్యగా నట్టాల నివారణ కార్యక్రమాలను గ్రామాలలో జూన్ 26వ తేదీ నుంచి జులై 10వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పశువుల యజమానులు పాల్గొనడం జరిగింది..

## ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?: కేటీఆర్

హైదరాబాద్ నగరం మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారు, బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వారు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, "గుజరాత్ రాష్ట్రానికి సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసింది. మరి, హైదరాబాద్ నగరానికి అత్యంత కీలకమైన మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు అనుమతులు ఇవ్వలేరా?" అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు

## ఇంటి పైకప్పు శుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ భవనాలపై వర్షపునీరు నిలవకుండా స్పెషల్ డ్రైవ్

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర ప్రజలు తమ ఇళ్ళు, భవనాల పైకప్పులను శుభ్రంగా ఉంచుకోవాలని, పైకప్పుల్లో వర్షపునీరు నిలవకుండా సజావుగా కిందికి సాగేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. గురువారం ఆయన సచివాలయ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పైకప్పుల్లో నీరు నిల్వ ఉండటం వల్ల ఆ నీరు లోపలికి వెళ్ళి ఐరన్ పాడై పెచ్చులు ఊడుతాయని, స్లాబ్ పటిష్టత దెబ్బ తింటుదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని మున్సిపల్, సచివాలయ, పాఠశాల, కమ్యూనిటీ భవనాలపై శుభ్రం చేసేందుకు వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. సంబంధిత సిబ్బంది పైకప్పులను శుభ్రంగా చేసి, నీరు సజావుగా, ఆటంకం లేకుండా సాగేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలు సైతం తమ ఇంటి, భవనాల పైకప్పులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కుండలు, ప్లాస్టిక్ బాటిల్ తదితర వాటిల్లో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో వర్షపునీరు వేగంగా బయటకు వెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే నగర పరిధిలో ప్రధాన డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు దాదాపు పూర్తి అయ్యాయని, మిగిలిన కొన్ని ప్రాంతాల్లో వారంలోగా పూర్తి చేస్తామన్నారు.

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్** శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 1,01,459 క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1,01,459 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 863.10 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 115.7856 టీఎంసీలుగా ఉంది.



## వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శశికళారెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 26:** వైయస్సార్ పార్టీ మహిళా విభాగానికి సంబంధించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శశికళా రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఎంపిక చేశారు. వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో శశికళారెడ్డి ఆంధ్రప్రదేశ్ సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో ఇండిపెండెంట్ డైరెక్టర్ గా పని చేశారు. ప్రస్తుతం మహిళా విభాగం విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక విషయంలో శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి కృషి చేశారని ఆయన పట్ల శశికళా రెడ్డి కృతజ్ఞతా భావాన్ని కనపరిచారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహిళా విభాగానికి తనను ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శశికళా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానం..



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిది లో ఉన్న పెసరవాయి గ్రామంలో ప్రైమరీ స్కూల్ ( ప్రభుత్వ పాఠశాల)నందు ప్రధానోపాధ్యాయు గా పనిచేస్తున్న ఎం.శివ శంకర్ రెడ్డి ఇక్కడి నుండి ఆళ్లగడ్డ తాలూకా కొత్తపల్లి గ్రామానికి సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళుతున్న ఆయనకు స్కూల్ తోటి ఉపాధ్యాయులు రాజేష్ జ్యోతి,పాపారావు, గ్రామానికి చెందిన సిరూప భాస్కర్ రెడ్డి సన్మానించారు, శివశంకర్ రెడ్డి సార్ మాట్లాడుతూ గతంలో నేను ఊరికి వచ్చినప్పుడు స్కూలు రావాలంటే కొంతమంది విద్యార్థులు మాత్రమే స్కూలుకు వచ్చేవారు క్రమంగా విద్యార్థులు పెరుగుతూ అన్ని విధాల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో స్కూలు మెరుగుపడటానికి కారణం ఆయన తల్లిదండ్రులకు ఇక్కడ పనిచేసిన తోటి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ స్కూల్ నందు పనిచేసి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇక్కడి వాతావరణము గ్రామంలో గ్రామ నాయకులతో గ్రామ ప్రజలతో తోటి మమేకత్వము ఏర్పడినది విద్యార్థులతో అందరితో సంతోషంగా గడిపినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది ఇక్కడ పనిచేసి ఉన్న రోజులు జ్ఞాపకాలు నేను ఎప్పటికీ మరువలేనిది, ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికులు తెలుగు కాశమ్మ, నాగ స్వప్న పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### తహశీల్దార్ పి. రమాదేవి.



**మహానంది, పల్లె వెలుగు** డ్రక్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యమని తహసిల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్‌ను పాడు చేసు కోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఈవోఆర్డి నాగేంద్రుడు,ప్రిన్సిపాల్ కె. లక్ష్మణరావు, ఎంపీహెచ్ఈవో హుస్సేన్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిరాం కాలేజ్ ఐసిటి అకాడమీ తో సంస్థాత్మక సభ్యత్వం



**నంద్యాల ప్రతినిధి. జూన్ 26. (పల్లె వెలుగు ):** శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజ్, ఐసిటి అకాడమీ తో సంస్థాత్మక సభ్యత్వం తీసుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన శిక్షణలు, ఎమర్జింగ్ లేటెస్ట్ టెక్నాలజీస్ పై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాపులు నిర్వహించబడతాయి.అలానే అధ్యాపకులకు వివిధ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ లో పాల్గొనడానికి మరియు నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది.ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ఈ సభ్యత్వం కాలేజీకి చెందిన అన్ని స్టేక్‌హోల్డర్ల అభివృద్ధికి దోహద పడుతుంది" అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గన్నారు.

## మలేరియా, అతిసార నివారణపై విద్యార్థులకు అవగాహన.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండలం నరసాపురంలో మలేరియా నివారణ మాసోత్సవం మరియు అతిసార నివారణ కార్యక్రమాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ మలేరియా వ్యాధి లక్షణాలు, దాని వ్యాప్తి మార్గాలు, చికిత్స విధానాలు గురించి విద్యార్థులకు వివరిస్తూ, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్పష్టత ఇచ్చారు. దోమల ఉత్పత్తి మురికి గుంతలను తొలగించడం, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి సూచనలు చేశారు. అనంతరం అతిసార నివారణపై కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అతిసార లక్షణాలు, శరీరంలో నీరసం మరియు విరేచనాల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించే విధానం, ఒఆర్ఎస్ ద్రావణం వాడకంపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియ.





## నియోజకవర్గ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి. నంద్యాల నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల. పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యలను తీరుస్తూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి టౌన్ స్థాయి నాయకులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు త్వరితగతిన తీర్చాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీల నియామక ప్రక్రియ కు టిడిపి అధిష్టానం అబ్జర్వర్లను నియమించడం జరిగిందని తెలిపారు . ఈరోజు వారిని నంద్యాల నియోజకవర్గ ప్రజలకు క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్చార్జ్ లకు పరిచయం చేయడం జరిగిందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయడానికి పార్టీ అధిష్టానం నంద్యాలకు ఆరు మంది అబ్జర్వర్లను నియమించడం జరిగిందని వారిని నందాల నియోజకవర్గానికి పరిచయం చేయడం జరిగిందని తెలిపారు. రెగ్యులర్ అబ్జర్వర్ గా పోతురాజు రవికుమార్ , ఎలక్షన్ అబ్జర్వర్ 1 గా ఆలం నరసనాయుడు , ఎలక్షన్ అబ్జర్వర్ 2 గా నబి సాబ్ , గోస్పాడు మండల అబ్జర్వర్ గా నంద్యాల రామేశ్వర్ రెడ్డి , నంద్యాల మండల అబ్జర్వర్ గా ఆన్సర్ భాష , నంద్యాల టౌన్ అబ్జర్వర్ గా కోరికే ఫణిరాజ్ లను నియమించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు . అలాగే నంద్యాల తెలుగుదేశం పార్టీ పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్తిస్థాయి కమిటీలను వేసి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అన్ని కమిటీలను వేయాలని తెలిపారు అలాగే రాష్ట్ర నామినేటర్ పోస్టుల్లో నిరాశ ఎదురైన వారికి పార్టీ పోస్టులలో నియమించాలని పార్టీ అధిష్టానం తెలియజేసినట్లు తెలిపారు. అలాగే యువతను ప్రోత్సహించే విధంగా కమిటీలలో యువకులకు మహిళలకు ప్రత్యేక స్థానం కేటాయించాలని తెలిపారు అలా చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్ల శ్రీరాములు , ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , చాబోలు ఇలియాస్ , మహబూబ్ వలి , పట్టణ అధ్యక్షులు ఖలీల్ , మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి మరియు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇంచార్జ్ లు మరియు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో విశ్వ భారతి మెడికల్ కాలేజీ పెంచికలపాడు వారు అంతర్జాతీయ మదకద్రవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి (మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులకు న్యాయ సేవలు) పథకం, 2015 గురించి వివరించారు. అందరూ ఆలోచించి ఇతరులను ఆలోచింపచేసి మీవంతు సహాయ సహకారాలను అందిస్తూ మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని, తద్వారా మనదేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డ్రగ్స్... మాదక ద్రవ్యాలు... ఈ మాట విననివాళ్లు లేదా ఈ పేరు తెలియనివాళ్లు అరుదు. తమాషాగా మొదలై అది లేకుంటే బ్రతకలేమనేంత బానిసలుగామార్చే శక్తి ఈ మహమ్మారి డ్రగ్స్ కు కలదని తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజీ విద్యార్థులకు ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి విద్యావ్యవస్థలలో ర్యాగింగ్ దానికి సంబంధించిన శిక్ష లు నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై భారతీయ శిక్షాస్మృతి ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమాన లేదా రెండు విధింపబడతాయని తెలిపారు నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిణామం మారుతుందని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగ్ లో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధింపబడుతుందని దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. విశ్వభారతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వివిధ వయసులవారు, రకరకాల స్థాయిల్లో ఉన్నవారు ఈ మత్తుపదార్థాల బారినపడి అన్ని రకాలుగా పతనమౌతూ, తమ కుటుంబ సభ్యులకు మనోవేదన మిగులుస్తున్నారన్నారు. సైక్రియాటిస్ట్ డాక్టర్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రగ్స్ మాఫియాలు విద్యాసంస్థల్ని, వాటిలోని విద్యార్థుల్ని లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నయన్నారు . నోడల్ ఆఫీసర్ డాక్టర్ మునీరుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణా గురించి మరియు మాదకద్రవ్యాల వాడకం వలన వచ్చే దుష్పరిణామాల గురుంచి వివరించి దాని వలన వచ్చే ప్రమాదాల గురుంచి అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాలను వాడటం వలన వారు తనను తానూ అదుపు తప్పి వారందరూ ఆరోగ్యాన్ని చెడకోట్టుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ప్రజా వినియోగ సేవల కోసం ఈ శాశ్వత లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు.న్యాయ సేవా సంస్థల చట్టం 1987 లో పేర్కొన్న 10 సేవలు పై అవగాహన కల్పించారు. అనంతరం ప్యారా లీగల్ వాలంటీర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు ర్యాగింగ్ కు వ్యతిరేకంగా మరియు అంతర్జాతీయ మాదకద్రయ్య వ్యతిరేక దినోత్సవం పై విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు డాక్టర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం









## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డిఐజి కోయ ప్రవీణ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, నగర మేయర్ బి.వై.రామయ్య తదితరులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1989 నుండి జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు..డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి డ్రగ్స్ మహమ్మారిని నాశనం చేయకపోతే, మానవాళి మొత్తం నాశనం అయిపోతుందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు.. డ్రగ్స్ వాడకం వల్ల తాత్కాలిక ఆనందం మాత్రమే లభిస్తుందని, ఒత్తిడి వల్లో లేక ఆనందం లభిస్తుందనో డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.. గతంలో చదువుతో పాటు మనసుకు ఉల్లాసం కలిగేలా ఆటలు, సంగీతం ఇలాంటి ఏదో ఒక వ్యాపకం ఉండేదని, ప్రస్తుతం అలాంటివి లేకుండా చదువు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు ఒత్తిడి కిలోన ఇలాంటి అలవాట్లకు లోనవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ లో కానీ క్రీడల లాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తే దురలవాట్లకు లోను కాకుండా ఉంటారని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.. ఇందులో భాగంగా మాదకద్రవ్యాలను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన తీసుకురావడం,మాదకద్రవ్యాలు సేవించే వారికి రిహాబిలిటేషన్, చికిత్స అందించడం కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు జిల్లాలో ప్రతినెల మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, శాశ్వతంగా బోర్డులను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞను రాయించడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సరఫరా వినియోగంపై నిఘా ఉంచడం జరుగుతోందన్నారు ఎక్కడైనా మత్తుపదార్థాల సాగు, వినియోగం లాంటివి తెలిసినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.. మత్తు పదార్థాల బారిన పడకుండా, మంచి నడవడికను అలవర్చుకోవాలని కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులు యువతకు సూచించారు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ కోరారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర , యోగాంధ్ర కార్యక్రమాలతో రాష్ట్రం లో ఉండే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారన్నారు... అదే విధంగా ఈరోజు యువత కి మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారన్నారు.... ప్రతిరోజు న్యూస్ పేపర్ లో వచ్చే కథనాలు చూసినట్లయితే 10 శాతం మత్తు పదార్థాలు వల్ల కలిగే సంఘటనలే ఉంటాయన్నారు.. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి యువత తెలుసుకొని మంచి మార్గంలో నడిచి జీవితంలో స్థిర పడాలని ఎంపీ యువత కి సూచించారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని, అందుకనుగుణంగా డ్రోన్స్, శాటిలైట్ ప్రక్రియల ద్వారా రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తి పిలుపుమేరకు మాదకద్రవ్యాల నియంత్రణకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు.. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండటంవల్ల ఒత్తిడి లాంటి పరిస్థితులు ఉండేవి కాదని, ప్రస్తుతం చిన్న కుటుంబాల వల్ల, తల్లిదండ్రులు ఉద్యోగాలు చేయడం వల్ల, ఒంటరి తనంతో మానవ సంబంధాలు దెబ్బ తిని, యువత ఇలాంటి అలవాట్లకు లోను అవుతున్నారని తెలిపారు.. మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు దృఢంగా ఉంటే ఇలాంటి అలవాట్లకు ఆస్కారం ఉండదని డిఐజీ అభిప్రాయపడ్డారు.. 1960లో రాష్ట్రంలో గంజాయి సాగు మొదలైందని, విశాఖపట్నం, గోదావరి ప్రాంతాల్లో శిలోన్ నుంచి వచ్చిన తమిళ కార్మికులు వారి వెంట తెచ్చుకున్న గంజాయి విత్తనాల తో ఈ సాగు మొదలైందని డీఐజీ తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని డీఐజీ వివరించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల యువత జీవితం నాశనం అవుతుందన్నారు... కేవలం ఒకరి జీవితమే నాశనం కావడం కాకుండా వారి కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుందన్నారు... గతంలో డ్రగ్స్ కేవలం పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే ఉండేవని ఇప్పుడు జిల్లాలకు కూడా వ్యాప్తి చెందిందన్నారు... మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు... వీటిని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిని సైతం నియమించడంతో పాటు మంత్రుల కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... అంతే కాకుండా ఎక్కడైతే గంజాయి సాగు జరుగుతుందో వాటిని నాశనం చేసే విధంగా డ్రోన్స్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగిస్తున్నారన్నారు.... గంజాయి రవాణా, వినియోగం ఎక్కడ జరిగిన వారిని కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.... గత గంజాయి సాగు బాగా పెరిగిందని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి సాగును పూర్తిగా నియంత్రించారన్నారు గతంలో 11,000 ఎకరాలు సాగులో ఉన్న గంజాయి సాగు ఇప్పుడు 100 ఎకరాలు కంటే తగ్గిపోయిందన్నారు.. 444 మందిని అరెస్ట్ చేశారన్నారు. పిల్లల ప్రవర్తన ఏ విధంగా ఉందనే దాని మీద తల్లితండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.. రాష్ట్రంలో ఉండే ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.. సంబంధిత కార్యక్రమాల ద్వారా వరల్డ్ రికార్డ్ అందుకోవడం జరిగిందన్నారు.. ప్రధాన నరేంద్ర మోదీ కూడా అభినందించడం జరిగిందన్నారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వ్యసనాన్ని మొగ్గలోనే త్రుంచి వేయాలని సూచించారు. యువత మరియు కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా ,కళాశాల, పాఠశాలలలో ఎవరైనా యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ విషయంలో ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని తెలిపారు. సమాచారం అందించిన వారికి రివార్డులు కూడా అందజేస్తామన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ కలిగి ఉన్నా, సరఫరా చేస్తున్నా, సేవించిన వారి పై %చీణూూ ూజు% ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుంటాయన్నారు. 6 నెలల వరకు బెయిల్ కూడా రాదన్నారు. యువత డ్రగ్స్ మత్తులో పడితే దొంగతనాలు చేస్తారన్నారు. పెద్ద పెద్ద నేరాలు కూడా చేస్తారన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారికి రిహాబిలిటేషన్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించి కౌన్సిలింగ్ చేసి వారిని మాదక ద్రవ్యాల వినియోగం నుండి బయటకు తీసుకుని వచ్చి ఆరోగ్యవంతులను చేస్తామని తెలియజేశారు.

కర్నూలు మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ.. పట్టణాలలో ఉన్న మాదక ద్రవ్యాల వినియోగం కల్చర్ ఇప్పుడు ఇతర ప్రాంతాలకు ప్రాకుతూ ఉండడమే కాకుండా రకరకాల వ్యసనాలకు యువత గురి అవుతున్నారని తెలిపారు.. తల్లిదండ్రులు తమ పిల్లలపై గట్టి నిఘా ఉంచి వారిని మత్తు పదార్థాల కు బానిసలు కాకుండా చూడాలని కోరారు. అవసరం మేరకే పిల్లలకు డబ్బులు ఇవ్వాలని సూచించారు. అధికంగా ధనం పిల్లలకు అందుబాటులో ఉంచరాదని తెలియజేశారు. ఈ మధ్య కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను కడుపులో ఉంచి రవాణా చేస్తున్నారని తెలిపారు.. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వాడకం , రవాణా విషయం తెలిసిన వెంటనే ఈగల్ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవలసిందిగా కోరారు. సమావేశాన్ని ఉద్దేశించి కేర్ కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ , స్ఫూర్తి రిహాబిలిటేషన్ శివ శంకర్ , సైకియాట్రి స్ట్ డాక్టర్ చైతన్య కుమార్, విద్యార్థినులు జయశ్రీ , సాహితీ , నయోమిక లు మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన జరిగే నష్టాల గురించి వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. తొలుత కర్నూలు రాజ్ విహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , డి ఐ జి కోయ ప్రవీణ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఎస్పీ విక్రాంత్ పాటిల్ , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు మేయర్ బి వై రామయ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, ఈగల్ టీమ్ ఎస్ఐ సుజన్ కుమార్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పిడి నాగశివ లీల, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, డిఈఓ శామ్యూల్ పాల్, తదితరులు పాల్గొన్నారు...











# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## కె.పి.జి స్కూల్, ఏ వి ఆర్, శ్రీ చైతన్య, విశ్వశాంతి హై స్కూల్స్... పుస్తకాల అమ్మకాన్ని అరికట్టలేని మండల విద్యాశాఖ అధికారి...

**కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 26** కడప నగరంలోని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి కార్యాలయం నందు ఆర్జెడి శామ్యూల్ గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ, ఆళ్లగడ్డ పట్టణంలోని కే పి జి హై స్కూల్, విశ్వశాంతి హై స్కూల్, ఏ వి ఆర్ హై స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు రాబడుతూ పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి వారు చెప్పిన విధంగా ఫీజులు ఏర్పాటు చేయకుండా వారి ఇష్టానుసారంగా నోటీసు బోర్డులో ఒక ఫీజు రాబట్టడం ఒక ఫీజు అన్న విధంగా వేలాది రూపాయలు వసూలు చేస్తూ ఉండడమే కాకుండా నిబంధనల ప్రకారం పుస్తకాల అమ్మకాలు చేయకూడదని చెబుతున్న స్కూల్ ఒక వ్యాపారం పుస్తకాలు విక్రయాలు ఒక వ్యాపారం గా కేటాయించుకొని ఒక్కో విద్యార్థి దగ్గర పుస్తకాల రేటు కంటే అదనంగా నాలుగు వేల నుండి పదివేల వరకు రాబడుతూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వారు విమర్శించారు,వ్యాన్ ఫీజు అని చెప్పి వేలాది రూపాయలు రాబడుతూ విద్యార్థులకు సరిపడు సీట్లు కేటాయించకుండా ఎక్కువమంది విద్యార్థులను వ్యాన్లు ఎక్కిస్తూ విద్యార్థుల ప్రయాణాన్ని ప్రమాదంగా మారుస్తున్నారని వారు విమర్శించారు, అపార్ట్మెంట్లు ఏర్పాటు చేసుకొని ఎటువంటి ప్లేగ్రౌండ్స్ లేకుండా విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారన్నారు, స్కూలు పెట్టిన తర్వాత నీళ్లు ఇవ్వకుండా ఉంటారా ఉంటారు అన్న విధంగా వాటర్ ఫీజు అని చెప్పడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు, తక్షణమే పైన తెలిపిన పాఠశాలలపై విద్యా సామాగ్రి అమ్మకాల అవినీతిపై మౌలిక వసతులపై చర్యలు తీసుకొని ఎంక్వయిరీ వేసి వాటి గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాల చేస్తామని హెచ్చరిస్తున్నాం..



## జమ్మలమడుగు గౌతం స్కూల్ లో మలేరియా నివారణ మాసో త్సవము

**జమ్మలమడుగు పల్లె వెలుగు జూన్ 26** 2025 మలేరియా గురించి అవగాహన పెంచడానికి మరియు ఈ ప్రాణాంతక వ్యాధిని నియంత్రించడానికి మరియు చివరికి తొలగించడానికి ప్రయత్నాలను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది. 2025లో, "మలేరియా మనతోనే ముగుస్తుంది: తిరిగి పెట్టుబడి పెట్టండి, తిరిగి ఊహించుకోండి, తిరిగి రెచ్చిపోండి" అనే థీమ్ మలేరియాకు వ్యతిరేకంగా పోరాటంలో పునరుద్ధరించబడిన నిబద్ధత మరియు వినూత్న వ్యూహాల అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కొని అన్నీ యూపీహెచ్సి నాగుల కట్ట పరిధి లోని గౌతమ్ పాఠశాలలో అవగాహణ సమావేశాలు,ర్యాలీ లు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాల్లో భాగంగా అవగాహణ కార్యక్రమాలను మరియు ర్యాలీ లను నిర్వహించడమైనది ఇందులో అధ్యాపక బృందము,విద్యార్థులు వైద్యాధికారులు,పర్యవేక్షక సిబ్బంది,క్షేత్ర సిబ్బంది,ఆశ కార్యకర్తలు,క్రొత్తగా నియమితులైన ఆరోగ్య కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు,ఈ మాసమంతా పూర్తి అవగాహన మరియు నివారణ ప్రధాన లక్ష్యముతో పనిచేయాలని ఇందులో పాల్గొన్న వక్తలు ప్రశాంగించారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వద్దిరాల వేతనదారులకు పడ్డాయోచ్....!!!!



**మైలవరం పల్లె వెలుగు జూన్ 26** కడప జిల్లా మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి, ధన్నవాడ, గ్రామాల ఉపాధి వేతన దారులు గురువారం ఉదయం నుండి ఉపాధి హామీ వేతన దారుల అకౌంట్లో డబ్బులు జమయ్యాయి. హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధి వేతనదారులు. భారత రాజ్యాంగం ద్వారా ఆగస్టు 25 వ తేది,2005 వ సంవత్సరంలో అమలులో పెట్టిన కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యం లేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో వయోజనులకు పనిని కోరిన వారికి ఆ గ్రామీణ పరిధిలోని ప్రజలకు పని దినములు కనీస వేతనం వచ్చేలాగున గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ చట్టాపరమైన హామీ ఇవ్వబడినది. ఉపాధి హామీ వేతన దారుల అకౌంట్లలలో డబ్బులు జమ చేసేందుకు కృషి చేసిన మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధి హామీ వేతనదారులు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### సింగల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్

**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 26(పల్లె వెలుగు):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన %వీణ% మొగలను అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళులర్పించారు. అంతేకాకుండా వారి కుమారుడు కి %వీస% షార్వదిన్ కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో: %వీణ% రషీద్, %వీణ% అమీద్, %వీణ% మునీర్, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, రేవల్లి రాజు, నాగార్జున, పుట్ట శివ, మట్ట శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు



## బాధితులకు ప్రభుత్వం నుంచి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ

### ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 26** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలకు చెందిన 12 మంది బాధితులకు మంజూరైన రూ.9.84 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. వైద్యానికైన ఖర్చులు చెల్లించి ఆర్థిక ఉపశమనం కలిగించారంటూ బాధితులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

**లబ్ధిదారుల వివరాలు** వడ్డే తరుణ్ 35,000 -% కనకవీడు పేట (వీ), నందవరం మడుగుంట చందన %- ?28,000 -% సొగనూర్ రోడ్, ఎమిగనూరు తగారం ప్రవీణ్ %- ?26,772 -% గంగవరం (వీ), నందవరం చాకలి భీమన్న %- ?15,000 -% ఇబ్రహీంపురం (వీ), నందవరం (ఎం) బండ రాములమ్మ %- ?31,724 -% ఎన్టీఆర్ కాలనీ గేట్, ఎమిగనూరు బోయ సంజన్న %- ?1,10,758 -% గాజులదిన్నె (వీ), గోనెగండ్ల (ఎం) కె. కుమార్ %జ/ూ% అవుల శాంతమ్మ %- ?1,50,000 -% పుట్టపాశం (వీ), గోనెగండ్ల కేటికే పీరన్న %- ?98,310 -% సొగనూర్ (వీ), ఎమిగనూరు మండలం బి. మొహమ్మద్ లియన్ %- ?1,78,036 -% దేవనకొండ పల్లవి సీమన్ %- ?50,878 -% హరిజనవాడ, ఎమిగనూరు బోయ పెద్ద హనుమంతు ?59,580 %-% రాయచోటి (వీ), నందవరం కీల శృతి %జ/ూ% కీలా గోరెంట్ల %- ?2,00,000 -% పెద్ద నేలటూరు, గోనెగండ్ల ఈ కార్యక్రమంలో గోనెగండ్ల టిడిపి నాయకులు నందవరం ఎమ్మిగనూరు మండల నాయకులు గ్రామ అధ్యక్షులు నందవరం మండలం క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, నరసప్ప సామెల్ తదితరులు పాల్గొన్నారు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### చల్ల వెంకట్ రెడ్డి మాజీ వీుజ

**వెల్దండ జూన్ 26(పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల కేంద్రంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల వెంకట్ రెడ్డి అన్నారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో చల్లపల్లి.ఈదమ్మ బండ తండాలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఈరోజు పార్టీ కార్యకర్తలతో కలిసి ముగ్గు పోసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతరంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దు అని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ %ూజు% పల్లవి గారు పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ గారు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస్ చారిఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్తూరి ప్రసాద్ కొర్ర శివ కొమ్ము దశరథం పకాడీ రామస్వామి అర్జున్ యాదయ్య బసవయ్య రాజు నాయక్ మహేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యా శాఖలో ప్రమోషన్ ఛానెల్ ఏర్పాటు కోసం గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ ని కలిసిన వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీలు



**విజయవాడ .జూన్ 26. (పల్లె వెలుగు ):**జూన్ 26, రాష్ట్రంలోని వార్డు ఎడ్యుకేషన్ %ట% డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, తమకు విద్య అనుబంధ శాఖలలో పద్ధోన్నతికి అవకాశం కల్పించాలనే దృష్టితో, గౌరవ గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేషన్ను కనీస అర్హతగా తీసుకుని నియమించబడ్డ ఏకైక కేటగిరీగా వార్డు ఎడ్యుకేషన్ %ట% డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు ఉన్నామని గుర్తు చేశారు. విద్య అనుబంధ శాఖల అంశాలు ఉన్న పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియలో ఉత్తీర్ణులై నియమితులైన తమను, విద్యా వ్యవస్థలో విలీనం చేసి, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, కంప్యూటర్ బోధకులు లేదా కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు అవసరమైన ఇతర శాఖలలో పదోన్నతులు కల్పించాలని కోరారు.ప్రస్తుతం విద్యా వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కొరత ఉందని పేర్కొంటూ, ఆ లోటును తీర్చడంలో వార్డు ఎడ్యుకేషన్%ట% డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలను వినియోగించ వచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో %ూూ ఔజుణూ జీూజ% రాష్ట్ర కార్యదర్శి మన్నె రాజశేఖర్ గారు, విజయవాడ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు మరియు ఇతర గ్రామ వార్డు సచివాలయ నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శివ

**దొర్నిపాడు జూన్ 26 పల్లె వెలుగు న్యూస్** మండలకేంద్రమైనదొర్నిపాడుస్థానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్గా శివ బాధ్యతలు స్వీకరచించారు. ఇటీవల జరిగిన నూతన నియామకాల్లో ఆయన తొలిపోస్టు దొర్నిపాడు ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు.ప్రస్తుతం పీహెచ్సీలో ఇద్దరు వైద్యులుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ వైద్యుడిగా పనిచేస్తున్న నాగేంద్ర ఉన్నత పైచదువులకు వెళ్లడం తో ఖాళీ అయినా స్థానంలో డాక్టర్ శివ బాధితులు చేపట్టారు, ఈ సందర్భంగా డాక్టర్ శివ మాట్లాడుతూసీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు ఎర్పాటు చేయాని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుహుల్ల ఖాన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీఓ. సి శివ మల్లేశ్వరప్ప



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు-**యర్రగుంట్ల -మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప గురువారం సందర్శించారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉర్దూ స్కూల్ నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరూ సకాలంలో విధులకు హాజరుకావాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప సూచించారు. గ్రామ పంచాయతీ లోని పలు రికార్డులను పరిశీలించారు. డ్రైనేజీ, పారిశుద్ధ్యం పనులు రొటీన్ గా కాకుండా సమస్య ఉన్న కొత్త ప్రాంతాలను సైతం ఎంపిక చేసి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. గ్రామీణ త్రాగునీటీ సమస్య తలెత్తకుండా పైపులైన్లు లీకేజీ కాకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో తెలియజేశారు.శుద్ధ జల కేంద్రాల నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను తప్పనిసరిగా చేపట్టాలని ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప ఆదేశించారు. సర్పంచ్ సుబాన్ వలి ఈవో హరి లీల కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించిన ఈఓ అశ్విన్. కుమార్:

### సర్పంచ్ లక్కాకుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనులు:

**శిరివెళ్ళ : పల్లె వెలుగు-**మండల కేంద్రంలోని పలు వార్డులలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను ఈవో అశ్విని కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఆధ్వర్యంలో దేగల పేట జండా పేట కుమ్మరిపేట తదితర కాలనీలలో డ్రైనేజీ తొలగింపు చెత్త చెదారం ఏరివేత మురికి నీటి నిలువలను నిర్మూలించుట తదితర పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. నిర్దేశించిన పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారా లేదా అని పరిశీలించడమే కాకుండా పనులను ఆదేశిస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా ప్రభల కుండా ఉండేందుకు గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.



# మత్తు పదార్థాల నివారణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనది :జిల్లా ప్రధాన న్యాయమూర్తి






**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి:** మత్తు పదార్థాలు నివారణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు.గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని సమాజం నుండి తరిమేయాలని పిలుపునిచ్చారు. తల్లి దండ్రులు పిల్లల అలవాట్లును నిశితంగా గమనించాలని, డ్రగ్స్ కు అలవాటుపడ్డ వారిలో వచ్చే మార్పులను గుర్తించడం సులువైనదని అన్నారు. ఇంటి నుండే మార్పు మొదలవ్వాలని తెలిపారు. డ్రగ్స్ భూతాన్ని తరిమేయడంలో సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను కానీ పోలీసు శాఖను సంప్రదించాలని పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ** డ్రగ్స్ ను తరిమేయడంలో ప్రతి ఒక్కరి బాగస్వామ్యం అవసరమని అన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన కోసం కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు.అధికారులు, ప్రజలు సమన్వయంతో మన జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాల గురించి పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

**ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ** యువత పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని సూచించారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సమీపంలోని పోలీస్ స్టేషన్ లో వివరాలు ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఉండే దుకాణాలపై పటిష్ట నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు.మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియచేయాలని ఆయన సూచించారు.మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసన బారి నుండి బయటపడేలా చేసేందుకు డీ అడిక్షన్ కేంద్రాలలో తగిన చికిత్స, కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మత్తు పదార్థాల వాడకంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడీషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, అడీషనల్ కలెక్టర్ లు పి. అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి , సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి,అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి , ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , విద్యా శాఖ అధికారి రాజేందర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, న్యాయవాదులు, డి.ఎస్.పి లు సంపత్ రావు, సూర్యనారాయణ,విద్యార్థులు,పోలీస్అధికారులు,న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## నిర్దేశించిన లక్ష్యం మేరా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రతి సెక్టార్ కు నిర్దేశించిన లక్ష్యం మేర బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని బ్యాంకులు రుణాలు లావాదేవీలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరియు వార్షిక క్రెడిట్ ప్లాన్ 2024-25 ప్రకారం మార్చి 31 నాటికి బ్యాంకుల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం రుణాలు లక్ష్యాన్ని రూ.2565.06 కోట్లుగా నిర్ణయించగా, రూ.1923.32 కోట్లు సాధించడం ద్వారా 74.98 శాతం పురోగతి సాధించారని వివరించారు.వ్యవసాయ రంగంలో రూ.2055.42 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.1219.48 కోట్లు మంజూరు చేసి 59.33 శాతం పురోగతి సాధించారని తెలిపారు. షార్ట్ టర్మ్ క్రాప్ రుణాలు 1344.57 కోట్లు కాగా 660.10 కోట్లు లక్ష్యం సాధించారని తెలిపారు.ఎం ఎస్ ఎం ఈ రంగంలో 96.73 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాగా 60.77 కోట్లు రుణాలు ఇచ్చారని, విద్యా రుణాలు 18.01 కోట్లు లక్ష్యం కాగా 7.23 కోట్లు రుణాలు ఇచ్చారని అన్నారు.గృహ నిర్మాణ రుణాలు 52.76 కోట్లు లక్ష్యం కాగా 3.14 కోట్లు మాత్రమే ఇచ్చారని రుణాలు మంజూరు పురోగతితో వెనుకబాటులో ఉన్నదని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని సూచించారు.ఇతర ప్రాధాన్యతా రంగాలకు 12.37 కోట్లు రుణాలు 38.48 కోట్లు రుణాలు మంజూరు చేసారని, అలాగే ప్రాధాన్యత రంగాలకు కూడా నిర్దేశించిన లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు.నాన్ ప్రైయారిటీ రంగంలో రూ.330.77 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.594.22 కోట్లు మంజూరు చేయడం ద్వారా 179.65 శాతం పురోగతి సాధించారని అన్నారు.



బ్యాంకర్లు వ్యవసాయ, విద్యా, గృహ రుణాలు. మంజూరు చేయాలని, గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేయాలని, ముఖ్యంగా హౌసింగ్ లోన్లు, విద్యా లోన్లలో పురోగతి పెంచాలని సూచించారు. రైతులకు, చిన్న, మధ్య తరహా వ్యాపారాల వారికి అవసరమైన క్రెడిట్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకర్లను ఆదేశించారు. కొత్తపల్లి గోరి, చల్లగరిగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలపై రైతులు నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలానే ఉంటే స్టేట్ కమిటీకి పిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వాలని సూచించారు. అందరం ఒక టీములాగా పని చేసి ప్రజలకు అవసరమైన రుణాలను సకాలంలో అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం 2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2920.33 కోట్లను ఆమోదించి, వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్డీఎం తిరుపతి, ఆర్బీఐ ఎల్డిఓ సాయి తేజారెడ్డి, నాబార్డు డిడిఎం చంద్ర శేఖర్, ఎస్బిఐ ఆర్ఎం సుబ్బారావు, టిజిబి ఆర్ ఎం ప్రభుదాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని ఈవీఎం, వివి ప్యాట్ గోదామును జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లు, గోదాం నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, రౌండ్ ది క్లాక్ మానిటరింగ్ తదితర అంశాలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గోదాములో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, అన్ని చర్యలు సక్రమంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, ఐటి పర్సన్ నవీన్ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి మునీందర్, సీపీఎం నుండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి జూన్ 26(పల్లె వెలుగు):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ కి చెందిన కమలమ్మ మృతి చెందిన ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మృతురాలి కమలమ్మ కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా బావండ్ల మధు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం రామకృష్ణ భగత్ సింగ్ కృష్ణయ్య సాయిలు జంగయ్య గౌడ్ నరసింహా భీమయ్య తదితరులున్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ని కలసిన యేన్నమ్స్ హాస్పిటల్ చైర్మన్.



**వెల్దండ జూన్ 26(పల్లె వెలుగు):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ ను వెల్దండ యెన్నమ్స్ హాస్పిటల్ చైర్మన్ యెన్నం హరికాంత్ రెడ్డి ఎస్పీ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వెల్దండ యెన్నం హాస్పిటల్స్ లో పోలీసులకు ఆరోగ్య భద్రత కు క్యాష్ లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. త్వరలోనే యెన్నం హాస్పిటల్స్ లో నిర్వహిస్తున్న పోలీస్ ఆరోగ్య భద్రత సేవలను ప్రారంభించడానికి ఆహ్వానించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

### బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు



**తలకొండపల్లి జూన్ 26 (పల్లె వెలుగు):** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆచారి అన్న సేవ సమితి ఆధ్వర్యంలో గత వారం రోజుల కిందటతలకొండపల్లి లో లింగంధన నరసింహ గారి భార్య లక్ష్మమ్మ గారుఅనారోగ్యంతో మరణించడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న మాజీ.జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్న గారి పిలుపుమేరకు ఈరోజు రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి శానమోని పాండు గారు 50. కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పసునూరి హరికాంత్ బండి యాదయ్య కట్టు మల్ల యాదగిరి బండి శాంతకుమారి తుమ్మ శీను కట్టుమల్ల రవి రమేష్ చెన్నయ్య మరియు తలకొండపల్లిబీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది

## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులర్పించిన నేతలు..



**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి** :మారేడుమిల్లి ఎన్కౌంటర్ మృతుడు కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ చిత్రపటానికి గురువారం భూపాలపల్లి గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా గాజర్ల రవి భారీ చిత్రపటాన్ని ఆయన సోదరులైన గాజర్ల అశోక్, సమ్మయ్య లకు అందించి ఆవిష్కరించారు. అనంతరం చిత్రపటాన్ని అక్కడే ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. జోహార్ కామ్రేడ్ రవన్న అంటూ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.పరామర్శించిన వారిలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్,ఉపాధ్యక్షుడు తడుక.సుధాకర్,ముత్యాల.రాజబాబు,కంకటి రాజవీరు,తాళ్లపల్లి శ్రీనివాస్,రావుల విష్ణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజాల రవీందర్,బాలగోని రమేష్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడులు

### ఏసీబీ వలలో కల్వకుర్తి 2వ ఎస్ఐ

### 10 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన 2వ ఎస్ఐ



**కల్వకుర్తి జూన్ 26 (పల్లె వెలుగు)** అవినీతిని నిర్మూలించి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఏసీబీ అధికారుల డేగ కన్ను పెట్టిన కూడా అవినీతి అధికారులు మాత్రం పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నారు ఏసీబీ అధికారులు అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పడుతున్న అవినీతికి పాల్పడుతున్న అధికారులు మాత్రం చలనం కలగడం లేదు అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు ఇస్తే కానీ మీ సమస్యలు పరిష్కారం కావాలంటూ బెదుంపులకు పాల్పడుతూ అమాయకుల నుంచి అందిన కాడికి దోచుకుని అవినీతి అధికారులు ఖజానా నింపుకుంటున్నారు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో రెండవ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రామచంద్ర జి బుధవారం రాత్రి పదివేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే కల్వకుర్తి మండలం గుంటూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య భూ వివాదం కేసు రాజీ కోసం ఎస్సై రామచందర్ జి రూ.20 వేలు లంచం డిమాండ్ చేయగా రైతు వెంకటయ్య రూ.10 వేలు ఇస్తానని ఒప్పుకొని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు దీంతో పథకం ప్రకారం బాధిత వెంకటయ్య రూ.10 వేలను ఇచ్చి 2వ ఎస్సై రామచంద్ర జి కి ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు సంబంధిత అధికారులు ఏసీబీ అధికారులు తమ కస్టాల్లోకి తీసుకొని విచారణ నిర్వహించి గురువారం నాంపల్లి ఏసిబి కోర్టులో హాజరపరుస్తామన్నారు ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ అధికారులను సంప్రదించాలని సమాచారం ఇచ్చి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు

## సాయి చందు విగ్రహావిష్కరణకు తరలిరండి



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ):** తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు సాయిచంద్ విగ్రహావిష్కరణ ఆదివారం తేదీ 29 న అమరచింతలో జరుగు కార్యక్రమంలో ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులు మేధావులు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వాల్ పోస్టర్లు గురువారం ఆమనగల్లో మాజీ జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పార్టీ వర్కింగ్ ప్రాసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోనా, శ్రీను నాయక్, ఉప్పుల రాములు యాదవ్, ఖాలీల్, బాలస్వామి, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే. వెంకటేష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,కొమ్ము ప్రసాద్, మహేష్ నేత, వరికుప్పల గణేష్, నాగిళ్ల జగన్, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ నాయక్, జంతుక శివ,జటవత్. పంతునాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి లో ఎమ్మెల్యే పర్యటన



**పల్లె వెలుగు న్యూస్ ( కల్వకుర్తి ):** కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శాసన సభ్యులు కశిరెడ్డి నారాయణ రెడ్డి నేడు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా 34 కోట్ల 70 లక్షల రూపాయల విలువైన %దీ% రోడ్లు మరియు బ్రిడ్జిలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ఎంపీ. డాక్టర్ మల్లు రవి, అచ్చం పేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొననున్నారు. పర్యటన వివరాలు: ఉదయం 8:30 గంటలకు ఆమనగల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో షటర్స్ ప్రారంభించనున్నారు, 9:30 గంటలకు చారకొండ నుండి చాంద్రాయణపల్లి వరకు 4.50 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన, 10:00 గంటలకు గోకారం నుండి తుర్కలపల్లి మద్యలో 4.60 కోట్లతో నిర్మించే బ్రిడ్జికి శంకుస్థాపన, %జీ% నగర్ నుండి పొల్కంపల్లి వరకు, మరియు జంఘూరెడ్డిపల్లి నుండి తిమ్మరాశిపల్లి మీదుగా 25.60 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు ఎంపీ డాక్టర్ మల్లు రవి కలిసి శంకుస్థాపన చేయటం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ మీడియా మరియు పత్రిక విలేకరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుక



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ):** గురువారం ఆమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల రాములు యాదవ్ జన్మదిన వేడుకలు అమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఉప్పుల రాములు చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ, పత్య నాయక్, కడ్తాల్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పార్టీ వర్కింగ్ ప్రాసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, ఖాలీల్,బాలస్వామి, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే. వెంకటేష్, %ూవీజ% మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,కొమ్ము ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### కమిషనర్ వెంకట్ రెడ్డి



**జూన్ 26. పల్లె వెలుగు దినపత్రిక. దమ్మాయిగూడ:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని 11వ వార్డులో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాలనీ తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల, తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాదుల వంటి వ్యాధులు ప్రభలే ప్రమాదముందని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత ను పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. పరిసరాలలో నీటి నిల్వ లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో మలేరియాని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఏసీబీ అధికారుల దాడితో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు
### భూ వివాదంలో 10,000 లంచం తీసుకుంటూ దొరికిన కల్వకుర్తి రెండవ ఎస్ఐ రామచందర్ జి

**నాగర్ కర్నూల్ జిల్లా** కల్వకుర్తి పట్టణంలో 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కల్వకుర్తి రెండవ ఎస్సై రాంచందర్ జీ. పూర్తి వివరాలకు వెళ్తే కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న రెండో ఎస్సై రాంచందర్ జీ 10వేలు లంచం తీసుకుంటూ ఏసిబీ అధికారులకు చిక్కాడు.గుండూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య భూ వివాదం కేసులో గొడవకు సంబంధించి స్టేషన్ బెయిలు కోసం వెంకటయ్యను ఎస్సై 10 వేలు లంచం డిమాండు చేయగా ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.ఏసీబీ అధికారులు చెప్పిన విధంగాఈరోజు సాయంత్రం రంగు పూసిన నోట్లు 10 వేలు ఎస్సైకి ఇవ్వగా జేబులోంచి తీయించి పరీక్షించగా రంగుపూసిన నోట్లు అని నిర్ధారించుకుని ఎస్సైని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణతెలియజేశారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే మమ్మల్ని సంప్రదించాలని డీఎస్పీ కోరారు. సంప్రదించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పై కేసు విషయంలో విచారణ చేసి కోర్టులో శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ):** ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన నారామౌని మల్లేష్ యాదవ్, గత కొన్ని రోజుల క్రితం చెరుకూరు గేటు వద్ద రోడ్ ప్రమాదంలో అకస్మాత్తుగా యాక్సిడెంటై మరణించడంతో, అతని క్లాస్ మెట్స్ పూర్వ టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు కలిసి ఆ కుటుంబానికి ఇబ్బంది కలగకుండా చేయూగా తన భార్య భాగ్య కు ఒక్క లక్ష రూపాయలు 1,00,000/- ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్గం సురేష్ గౌడ్, దుడ్డు కృష్ణ యాదవ్, ఎర్రవోలు శ్రీనివాస్ కేకే ముదిరాజ్, గజ్జ నరేందర్ గౌడ్, చిట్టిమల్ల చెన్నకేశవులు, ఎర్రవోలు వెంకటేష్ ముదిరాజ్, మహమ్మద్ అజీమ్, నాగేందర్, నవీన్, బత్తుల చెన్నకేశవులు, దుడ్డు శ్రీశైలం, పల్లె వెంకటేష్ ఆటో డ్రైవర్, మణిపాల్ నాయక్, ఎండి అజార్, ప్రకాష్, శ్యాంసుందర్, శ్రీనాథ్, ఉప్పుల అలాజి, బాలరాజ్, దశరథం, రంజిత్, పెద్దాపూర్ శేఖర్, ఎర్రవోలు శేఖర్, కొప్పు కృష్ణ ఉన్నారు.



# ప్రశ్నిస్తే దాడుల....?

### జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తున్నాం
### - గండ్ర యువసేన అధ్యక్షుడు,మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గండ్ర యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, తదితర విషయాలలో జరిగిన అవినీతి గురించి పత్రికల్లో వార్తలు రాశాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తే దాడులు చేయడం మానుకోవాలని , దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్ష్య సాధింపు చర్యలు మానుకొని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయిందని , ప్రశ్నిస్తే దాడులు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## ఇల్లు కోల్పోయిన బాధితులకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం...

### ప్రజల ఎవరు కూడా ఆందోళన చెందవద్దు
### ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తాం..
### చారకొండ మండలం సిరిసనగండ్ల గుట్ట ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ...



**చారకొండజూన్ 26(పల్లె వెలుగు):** చారకొండ మండల పరిధిలో ఇటీవల కాలంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం భూముల్లో నిర్మించుకున్న ఇండ్లను కోర్టు ఉత్తర్వుల ద్వారా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పోలీసులు కలిసి 33 ఇండ్లను ఖాళీ చేయించి కూల్చి వేయడం జరిగింది... కూల్చివేతలో ఇండ్లు కోల్పోయిన బాధితులు అందరికీ చారకొండ మండలం పరిధిలో శివారులో ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుంది కావున ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు కొంతమంది ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి అనవసరమైనటువంటి ఆందోళన చెందుతున్నారు... ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున అండగా ఉంటాం వారందరి కూడా త్వరలోనే ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరుగుతుంది. దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరుచున్నాము... కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ఉన్నటువంటి ప్రజలను రెచ్చగొడుతూ వారిలో బయందోళన సూచిస్తున్నారు ఎవరు కూడా ఆందోళన పడవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది... ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేయడానికి స్థానిక తాసిల్దార్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకట్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి మార్కెట్ చైర్మన్ అంతటి మల్లేష్, మండల స్థానిక నాయకులు భీముడు నాయక్ నర్సింహారెడ్డి , గురువయ్య, కదారి వెంకటయ్య , యూత్ కాంగ్రెస్ జైపాల్, శ్రీపతి రావ్, మహేందర్ ,

## నాశముక్త భారత్ అభియాన్ జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం



**భూపాలపల్లి జూన్ 26 పల్లె వెలుగు ప్రతినిధి:** నాశముక్త భారత్ అభియాన్ లో భాగంగా జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముగింపు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్లు అశోక్నకుమార్, శ్రీమతి విజయలక్ష్మి ల్, జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి మల్లీశ్వరి హాజరై, యువతను మాదకద్రవ్యాల వ్యసనాల నుండి దూరంగా ఉంచే దిశగా చేపట్టిన చర్యలపై మాట్లాడారు. యువత దేశ భవిష్యత్తు అయిన దృష్ట్యా వారిలో చైతన్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలనే సంకల్పంతో నాశముక్త భారత్ పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ప్రత్యేకంగా నాశముక్త భారత్ వారం నిర్వహించబడగా, ఇందులో విద్యాసంస్థల స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం, వకృత్వ పోటీలు,అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు కార్యక్రమ ముగింపు సందర్భంగా ప్రథమ, ద్వితీయ బహుమతులను ముఖ్య అతిథు లచే ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ , ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ శ్రీనివాస్, సిడిపిఓ మహాదేవపూర్ రాధిక, సూపర్వైజర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఏసీబీ వల: లంచం తీసుకుంటూ ఇద్దరు అరెస్ట్!

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. తాజాగా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లుల మంజూరు కోసం వారు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఆదిలాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న బట్టల రాజ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొండ్ర రవి కుమార్ ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.15,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు.

# నల్లపోచమ్మజిదేవాలయం భూమి ఆక్రమణ

### ఎస్సీ అర్వమాల దళిత కులాలను వ్యతిరేకిస్తూ దౌర్జన్యంతో దేవాలయ భూమిని ఆక్రమిస్తున్న స్నేహపూరి కాలనీ వాసులు..
### గత 300 సంవత్సరాల నుండి (అర్వమాల) మా పూర్వీకులు దైవ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు..
### సర్వే నెంబరు 564, 478 అండ్ 214 భూమి లో అర్వపోచమ్మ, నల్లపోచమ్మ దేవాలయం
### -అధ్యక్షుడు జి. గణేష్, నల్లపోచమ్మ దేవాలయం (అర్వమాల)

**దమ్మాయిగూడ, జూన్ 26, పల్లె వెలుగు దినపత్రిక.** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో సఫారీ ఎంక్లేవ్, స్నేహపూరి కాలనీ మధ్యలో సర్వే నెంబరు 564, 478 అండ్ 214 లలో భూమి పూర్తి విస్తరణ 361 చదరపు గజాల్లో ఉన్న ప్రాంగణంలో అర్వపోచమ్మ, నల్లపోచమ్మ దేవాలయంగా పిలవబడుతున్న ఈ దేవాలయం చరిత్ర గత 300 సంవత్సరాల నుండి (అర్వమాల) మా పూర్వీకులు దైవసేవ కార్యక్రమాలు చేసుకొంటూ వస్తున్నారు. ఈ దేవాలయం పరిధిలో ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమును స్నేహపూరి కాలనీవాసులు కులం పేరుతో దూషిస్తూ అక్రమంగా



దురాక్రమణంతో స్వాధీనం చేసుకుంటున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది. మా పూర్వీకులు కాలంనాటి ఈ దేవాలయం వారసత్వంగా భక్తి శ్రద్ధలతో సంక్రమిస్తూ వస్తున్నాం. గత కాలం నుంచి 2025 సంవత్సరం వరకు అమ్మవారి దీవేనల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని ముందు చూపుతో వచ్చిపోయే భక్తులకు మౌలిక సదుపాయాలు అందించాలనే తలంపుతో దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమును 2006 - 2007 సంవత్సరంలో ఎదురుగా ఉన్న స్నేహపూరి కాలనీ బిల్డర్ ద్వారా అనుమతి తీసుకుని ఈస్ట్ ఫేసింగ్ లో ఎంట్రన్స్ గేటును అమర్చి పెట్టి సాధీనంలో ఉంటూ వస్తున్నాం. 2023 సంవత్సరంలో ఈ విషయం మేరకు సివిల్ కోర్టులో స్నేహపూరీ కాలనీ వాసులపై సివిల్ కేసు ఫైల్ చేసి ఐ ఏ నెంబర్ 590/2023 ఓఎస్ నెంబర్: 679/2023 సెప్టెంబర్ 15, 2023 రోజున ఇంజక్షన్ ఆర్డర్ కోర్టు ద్వారా తీసుకొని కబ్జాలో ఉన్నామని తెలిసి కూడా అప్పనంగా దేవాలయ భూమిని స్నేహపూరీ కాలనీ వాసులు మా పొజిషన్లో ఉన్న భూమి అక్రమంగా ఆక్రమించుకున్నటుకు దౌర్జన్యంతో దాడికి దిగుతూ భూకబ్జా చేసారు. తిరిగి అడ్డు వచ్చిన దేవాలయ ముఖ్య కార్యనిర్వాకుడైన జి. గణేష్ పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీస్ డిపార్ట్మెంట్ వారి పూజారి రజిని, ఉమాదేవి పై దాడి చేస్తూ అక్రమ కేసులు పెట్టి నానా బూతు మాటలు తిడుతూ అవమానిస్తూ దళిత కులం అంటూ వారినీ హీరోగా చూస్తున్నారు. ఈ విషయంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో అడ్మిన్ ఎస్సై మహమ్మద్ ఇద్రీస్ అలీ కులం పేరుతో చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారని దయచేసి తక్షణమే ఈ దేవాలయం భూమిని, మమ్మల్ని కాపాడవలసిందిగా చర్యలు తీసుకోగలరని కంప్లైట్ చేయడం జరిగింది. ఈ నల్లపోచం దేవాలయం భూమిని కాపాడుతూ స్నేహపూరి కాలనీ వాసులు నుంచి మాకు ప్రాణ హాని నుంచి కాపాడాలని నల్లపోచమ్మ దేవాలయం అధ్యక్షుడు జి. గణేష్, దేవాలయ కమిటీ కార్యవర్గం వేడుకున్నారు.



# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం.






## గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ.

## బెల్లంపల్లి ఏసీపి రవికుమార్.

**మంచిర్యాల బ్యూరోజూన్ 26, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ"ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని ఏసీపీ రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మందమర్రి సింగరేణి గ్రౌండ్ నుండి మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీలో సింగరేణి మందమర్రి ఏరియా జీఎం శ్రీ దేవేందర్, ఇతర సింగరేణి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. "మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి" వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి, "యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ..... "దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి, ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం, వాటి వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.

**సింగరేణి జీఎం దేవేందర్ మాట్లాడుతూ....** "చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారు. ఈ మత్తు అనే మహమ్మారి నుండి మన యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... "సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుంది. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, యాంటీ-డ్రగ్ కమిటీలకు లేదా డయల్ 100, 1908 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని వారు సూచించారు. అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు, సింగరేణి పర్సనల్ మేనేజర్, ఎస్ఓ టూ జీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధుల్లో ఉత్తమ ప్రతిభకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కి ప్రశంసలు

## జిల్లా ఎస్పీ శబరీస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేత




**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 26:** తాడ్వాయి మండలంలోని మెరుగైన శాంతిభద్రతల పర్యవేక్షణ, పౌరులకు అత్యుత్తమ సేవలు అందించేందుకు పోలీస్ శాఖ అనుసరిస్తున్న అత్యుత్తమ సేవ (17 వర్టికల్) విభాగంలో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి కి, ఈ జూన్ నెలలో ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. గతంలో మే నెలలో కూడా జిల్లా వ్యాప్తంగా తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి ఎస్పీ ద్వారా ప్రశంసా పత్రాలు అందుకని, అభినందనలు పొందారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ప్రతిరోజు విధుల్లో మెరుగైన సేవలందిస్తారు. శాంతిభద్రత పరిరక్షణ, పౌరులకు ఉత్తమ సేవలను అందించడంలో ఆయన కృషి ఎనలేనిది. అందుకు ఆయన కృషికి గుర్తించి ములుగు జిల్లా ఎస్పీ మే, జూన్ నెలలో ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రాలు అందించి అభినందించినందుకు మండల, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ వేత్తలు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డి.ఎస్.పి.ఎన్ రవీందర్, పస్రా సిఐ గద్ద రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతి కార్యక్రమం.





**మంచిర్యాల బ్యూరో జూన్ 26, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, మందమర్రి జయశంకర్ సార్ చౌరస్తాలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ..... చత్రపతి సాహు మహారాజ్1874, జూన్ 26 మహారాష్ట్రలో బోన్సే రాజవంశానికి చెందిన ఒక యాదవ రాజు భారత రాచరిక రాష్ట్రమైన కొల్లాపూర్ మొదటి మహారాజ్ చత్రపతి సాహు మహారాజ్ ప్రజాస్వామ్యవాది మొదటిసారి భారతదేశంలో తన ప్రభుత్వంలో అన్ని కులాల వారికి రిజర్వేషన్ కల్పించారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ లకు తన మంత్రివర్గంలో స్థానం కల్పించారని అన్నారు. చత్రపతి సాహు మహారాజుని ఆదర్శంగా తీసుకొని ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పెద్ద పెల్లి సత్యనారాయణ, గజలి లక్ష్మణ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు. దాసరి రామన్న, ఎడ్ల శంకర్, లయోలా కుమార్. సామల విద్యాసాగర్, పాత వీరస్వామి అంబేద్కర్ సంఘం నాయకులు, నారా లింగయ్య, ఏ సత్యనారాయణ, రామ టెంకి దుర్గారాజ్, నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు. తాళ్లపల్లి బాలరాజ్, మామిడి పాపన్న, గుడి కందుల సమ్మన్న, దొరిశెట్టి రామన్న, ఉదయ రాజ్,

నోముల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ నమస్కారములత పెద్ద పెల్లి సత్యనారాయణలి%ఎన్వూ% జాతీయ నాయకులు

# సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై బెల్లి లలితక్క యాదవ్ విగ్రహం పెట్టాలి

## పూలపల్లి సుందర్ యాదవ్ నేరేడుమెట్ యాదవ సంఘం నాయకులు






**మల్కాజిగిరి 26:** సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై తెలంగాణ గాన కోకిల యాదవుల ముద్దుబిడ్డ బెల్లి లలిత యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గురువారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో సూపర్డెంట్ నరసింహ రెడ్డి కి నేరేడుమెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో పూలపల్లి సుందరి యాదవ్ నాయకత్వంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మలిదశ తెలంగాణ పోరాటంలో స్వరాష్ట్రం కోసం సఫారీ పాలన కోసం అణగారిన కులాల హక్కుల కోసం గొల్ల కురుమల ఆత్మగౌరం కోసం ప్రాణాన్ని తునప్రాయంగా ఇచ్చిన పోరాట యోధురాలు బెల్లి లలిత అని పూలపల్లి సుందర యాదవ్ గుర్తు చేశారు అనేక పోరాటాల్లో పాలుపంచుకున్న బెల్లి లలిత యాదవ్ ను అగ్రకుల దురాంకారులు భువనగిరి గడ్డమీద 17 ముక్కలు నరికి చంపారు ఆమె పోరాట చరిత్రను యాదవ జాతి తెలంగాణ ప్రజలకు తెలిసే విధంగా ఉండాలని సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు రేపటి తరాల కోసం చరిత్రలో యాదవుల ముద్దుబిడ్డగా నిలుస్తుందని నిలువాలని సుందర్ యాదవ్ ఆకాంక్షించారు మినీ ట్యాంక్ బండ్ పై బెల్లి లలిత యాదవ్ విగ్రహానికి ఎవరు అడ్డుపడ్డ నేరడమెట్టు యాదవ సంఘం అఖిల భారత యాదవ మహాసభ ఊరుకోదని సుందర్ యాదవ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కసర బోయిన సతీష్ యాదవ్, పొన్నగంటి హరికృష్ణ యాదవ్, గజ్జి ప్రవీణ్ యాదవ్, పంజా శ్రీకాంత్ యాదవ్, గుండెబోయిన ఉపేందర్ యాదవ్, పర్ష శ్రీనివాస్ యాదవ్, మారబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలి.

## ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు.

**మంచిర్యాల బ్యూరో జూన్ 26, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమ్మరి స్వప్న భవనంపై నుండి దూకిన ఘటనపై పారదర్శకంగా విచారణ జరిపించి,కారకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురుకులాల జోనల్ ఆఫీసర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..... మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలికల డిగ్రీ కళాశాల యందు ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమ్మరి స్వప్న అనే విద్యార్థి భవనంపై నుంచి పడిన ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని, అదే కళాశాల యందు కొద్దిరోజుల ముందు మరొక అమ్మాయి భవనంపై నుంచి పడి మృతి చెందిన ఘటన మరవత ముందే ఇప్పుడు మరొక అమ్మాయి పడడం మిగతా విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని, ఘటనలు ఇలాగే పునరావృతం అయితే విద్యార్థుల సంఖ్య పడిపోయే ప్రమాదం ఉందని వారన్నారు. కావున వెంటనే విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కుమ్మరి స్వప్న అనే విద్యార్థిని ఘటనపై పూర్తి విచారణ పారదర్శకంగా జరిపించి,విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో ఉన్న అనుమానాలు తొలగించేలా కారకులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో,

చిప్పకుర్తి శ్రీనివాస్ - తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి(టీ.వీ.యు.వి), చేరాల వంశీ - జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(జేవీఎస్), అంకం సాగర్ బీసీ సంఘాల జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి.. ప్రజాస్వామ్యంపై చేసినట్లే నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

## ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 26:** తాడ్వాయి మండలం ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యం పైన దాడి అని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నార్లాపూర్ ఆయన స్వగ్రామంలో శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించి జరిగిన సంఘటన విషయాల గురించి తెలుసుకున్నారు. ఏది ఏమైనా ఆంధ్రజ్యోతి విలేఖరి పై దాడి బాధాకరం అన్నారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజ బిక్షపతి గౌడ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు రథసారథులు అయిన జర్నలిస్టులపై దాడి చేయడం సిగ్గుచేటు అని ముంజాల అన్నారు. నిరుపేదల బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతుకను మూసివేయాలని అనుకోవడం అవివేకానికి నిదర్శనం అని ముంజాల అన్నారు. పత్రికకు స్వేచ్ఛ లేదా వాస్తవాలు రాయకూడదా పత్రికలు ఏం చెప్తున్నాయి అర్హులైన నిరుపేదలైన బీదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అడుగుతున్నాయి ? దానికి మీరు భౌతికంగా దాడి చేయడం ఎంతవరకు న్యాయం అని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకోవాలి మాట్లాడుకోవాలి కానీ రౌడీషీటర్లా ప్రవర్తించకూడదు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాదండి దేవేందర్, ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి జిల్లా



అధ్యక్షురాలు దొనికెల లత, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి, గుట్ట మీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రైతు కన్నీటి గాథ: ఎండిపోతున్న పంటపొలానికి బకెట్లతో నీళ్లు!

ఆశగా ఆకాశం వైపు చూస్తూ, ఎండిపోతున్న పంటను ఎలాగైనా బతికించుకోవాలని ఒక రైతు పడుతున్న ఆవేదన చూపరులను కలచివేస్తోంది. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో, ఉన్న కొద్దిపాటి నీటితోనే పంటను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఆముదాల రమేష్ అనే రైతు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆముదాల రమేష్ ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట సాగుచేశాడు. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే రాష్ట్రాన్ని పలకరించడంతో, సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, పంట బాగా పండుతుందని రమేష్ ఎంతో సంతోషపడ్డాడు. అయితే, అతడి ఆశలు ఎక్కువ కాలం నిలవలేదు. రుతుపవనాలు ప్రవేశించిన తొలినాళ్లలో కాస్త వర్షాలు కురిసినా, గత మూడు వారాలుగా వరుణుడు జాడలేకుండా పోయాడు. దీంతో వేసిన మొక్కజొన్న పంట నీరులేక ఎండిపోయే దుస్థితికి చేరుకుంది. పంట కళ్లెదుటే ఎండిపోతుండటంతో తట్టుకోలేని రమేష్, ఎలాగైనా దాన్ని కాపాడుకోవాలని నిర్ణయించుకున్నాడు. రోజూ నీటి ట్యాంకర్లను డబ్బులిచ్చి తెప్పించుకుంటున్నాడు. ఆ నీటిని బకెట్లతో నింపి, మొక్కజొన్న మొక్కల మొదళ్లలో పోస్తూ పంటకు జీవం పోసే ప్రయత్నం చేస్తున్నాడు. ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న పంటకు ఇలా బకెట్లతో నీరు అందించడం ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయినా, కౌలుకు తీసుకున్న భూమి, పెట్టిన పెట్టుబడి వృథా కాకూడదన్న తపనతో అతడు ఈ భగీరథ ప్రయత్నం కొనసాగిస్తున్నాడు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా పశ్చిమగోదావరి జిల్లాను తీర్చిదిద్దుదాం.



## మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంచాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 26 పల్లె వెలుగు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భగా భీమవరం అంబేద్కర్ సెంటర్ నుండి అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి, అడిషనల్ ఎస్పీ కే. భీమారావు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కి బానిసలూ కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చున్నారు. మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఫ్యాషన్ గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ ముఖ్యంగా యువత విద్యపై దృష్టి కేంద్రీకరించాలని ఆల్కహాల్, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా పశ్చిమగోదావరి జిల్లాను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే పోలీస్ వారికి తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ చదువుకునే దశలో విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని చెడు స్నేహాల వైపు వెళ్ళకూడదు అన్నారు. ఇటీవల యువత ఆల్కహాల్, గంజాయికి అలవాటు పడుతున్నారని తల్లిదండ్రులు వారి పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. ఆల్కహాల్, గంజాయి వినియోగానికి అలవాటు పడితే వారి భవిష్యత్తు అగమ్య గోచరమవుతుందన్నారు. యువతను, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కొందరు గంజాయి అలవాటు చేస్తున్నారని అటువంటి వారి వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్లో గాని, 1972 గాని కాల్ చేస్తే తగు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ ర్యాలీలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి,



జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ కే. భీమారావు, ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ఆర్ఎస్ కుమారేశ్వరన్, డీఎస్పీ జయ సూర్య, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు, డిఎన్ఆర్, ఎస్ ఆర్ కె ఆర్, బివి రాజు, ఆదిత్య కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, మెంటే పార్థసారథి, ఇందుకూరి రామలింగరాజు, మేరగని నారాయణమ్మ చెరుకువాడ రంగ సాయి, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# బహుజన చైతన్య వేదిక కమిటీ ఎంపిక



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 26: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్మృతి వనం నందు బహుజన చైతన్య వేదిక తాలూకా మరియు మండల కమిటీల ఎంపికను బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపకలు అధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి ఏ నారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రోద్దం బాబు, ప్రసాదులు హాజరయ్యారు. ఇందులో తాలూకా కమిటీ అధ్యక్షులుగా ఉదుగురు ఆటో తిప్పయ్య, తాలూకు ఉపాధ్యక్షుడిగా టి శంకర్, మధు, మంజునాథ్, తాలూకా జనరల్ సెక్రటరీగా ఎల్లోటి హనుమంతు, తాలూకా కార్యదర్శిగా తిప్పే హనుమంతు, తాలూకా జాయింట్ సెక్రెటరీగా గుడిబండ రవిలు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి ప్రసాద్, కేంచప్ప, నరసింహప్పలను ఎంపిక చేశారు. అదేవిధంగా అమరాపురం మండల కమిటీ అధ్యక్షులుగా వీరాపురం సురేష్, ఉపాధ్యక్షులుగా హల్కూర్ కరియన్న, భూతరాజు ,రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నిదురఘట్ట మంజునాథ్, కార్యదర్శులు గా అమరాపురం సిద్దేశ్వర, వలస కుమార్, విరప సముద్రం రాజప్ప, సమన్వయకర్తగా గౌడనుకుంట రామచంద్రప్ప, మండల మైనార్టీ అధ్యక్షులుగా హి దాయత్, ఉపాధ్యక్షులుగా పిఓపి దాదా పీర్, ఇర్ఫాద్ మండల ఈసీ మెంబర్లుగా కాచి కుంట హనుమంతరాయ, కాచికుంట నితిన్, రాజు, నవీన్ ,నరసింహమూర్తిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం యువత నడుం బిగించాలి

### ఆళ్లగడ్డ డిఎస్పి కె ప్రమోద్ గంజాయి కు సంబంధించిన వివరాలు తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వండి డీఎస్పీ కే ప్రమోద్



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 26 పల్లె వెలుగు విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ పట్టణం లోని వై పి పి ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని సంయుక్తంగా కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రభావం సమాజంపై ఎంత తీవ్రంగా ఉంటుందో వివరించారు. మొదట ఎలా ఉంటుందో తెలుసుకుందామని ప్రయత్నించి తర్వాత అది అలవాటుగా మారి వ్యసనంగా మారుతుందని బానిసగా మారితే వారు సామాజిక వ్యతిరేక ప్రవర్తన కలిగి నేరాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. తెలిసి తెలియని వయసులో గంజాయి అలవాటు పడితే మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన పేర్కొన్నారు గంజాయి తీసుకోవడం మరియు రవాణా కార్యకలాపాల్లో పాలు పడితే 20 సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. తమ పరిసర ప్రాంతాలలో లేదా కళాశాలలో గంజాయి సంబంధిత ఏమైనా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలని సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలు గోపంగా ఉంచబడతాయని తెలిపారు విద్యార్థులు మత్తు పదార్థాలకు ఆలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్రక్షకు భావించగా మారితేడీఎస్పీ ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని వివరించారు. సీఐలు మురళీధర్ రెడ్డి,యుగంధర్ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఎంపీడీవో నూర్జహాన్ బేగం, అనంత డిగ్రీ కళాశాల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, వై పి పి ఎం జూనియర్ కళాశాల అధ్యాపకులు మహేశ్వర్ రెడ్డి అమీర్ భాష ప్రసంగించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల సెంటర్లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.







# ఏర్పాట్లు పరిశీలన

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 26 పల్లె వెలుగు ఆలయాలను దర్శించే భక్తుల సౌకర్యార్థం ఆయా విస్తృత ఏర్పాట్లు చేస్తూ భక్తుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా దేవరాయశాఖ కూనిర్వహణ ప్రసాదాల తయారీ, అన్నప్రసాదవితరణ, హరిశుద్ధ్య నిర్వహణ మొదలైన ఏర్పాట్లకు సంబంధించి ప్రామాణిక నిర్వహణ విధానాలను %ూఖఅఝతీఈ జశీంవతీశీఱఅస్త్రూతీశీ% రూపొందించింది. ఎస్.ఓపికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా యో ప్రధానాలయాలలో ఏర్పాట్ల కల్పనను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు (మానిటర్ చేసేందుకు పలువురు దేవదాయశాఖ అధికారులను ప్రత్యేకంగా నియమించింది. ఆయా ఆలయాలలో ఏర్పాట్లకు సంబంటంట్ పబ్లిక్ పర్ ఫెక్షన్ వచ్చే విధానం ద్వారా భక్తుల నుంచి రోజువారిగా అభిప్రాయాలను కూడా సేకరించబడుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీశైలం శ్రీకాళహస్తి కాణిపాకం మొదలైన దేవస్థానాలలో ఆయా ఏర్పాట్లను పరిశీలనకు దేవదాయశాఖ శ్రీ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్, ప్రాంతీయ సంయుక్త ఆమీషనర్ మల్లీజో తిరుపతి పరిశీలకులుగా నియమించింది. తదనుగుణంగా ఈ రోజు శ్రీ ఎస్.ఎస్ చంద్రశేఖర ఆజాద్ శ్రీశైలంలో ఆయా సౌకర్యాల కల్పనను దేవస్థాన కార్యనిర్వహణధికారి శ్రీ యం. శ్రీనివాదిగావుతో కలిసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణము, క్యూలైన్లను ప్రసాదాల విక్రయకేంద్రాలు, అన్నప్రసాదవితరణ కళ్యాణకట్టు నేతిలో పారిశుధ్య నిర్వహణ మొదలైనవాటిని వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త కమీషనర్ మాట్లానుతూ అమ్మవారి ఆలయం మొదలైన చోట్ల మేరక్యూలైన్ నెడల్పులను పెంచే అంశాన్ని పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారుందు కా వారు మాట్లాడుతూ క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపట్ల ప్రత్యేకశ్రద్ధ ఉనఖద్యాలన్నారు. ముఖ్యంగా యాత్రికులు బసచేసి దేవస్థానం పత్రాలు, కాలేజీలు, జనసమూహం ఎక్కువగా ఉండే ప్రధాన కూడళ్ళు ప్రభాబిలీధులు మొదలైనచోట్ల ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించే విధంగా పారిటద్య విభాగం చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం పారిశుద్ధ్య విభాగ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. అదేవిధంగా శౌచాలయాల నిర్వహణలో శు భ్రత ముఖ్యమన్నారు. పలుచోట్ల ఉండే శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. రోజాగా భక్తులకు అందజేసి ఉచిత ప్రసాదాలు విక్రయానికి అందుబాటులో ఉంచిన అడ్డు. పులితోగ ప్రసాదాలు రుచికరంగా ఉండేటట్లుగా సిద్ధకనబర్చాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరంలో కూడా శులిశుభ్రతడు పెద్దనీట వేయాలన్నారు. అన్నప్రసాదాలు గురకరంగా ఉండేవిధంగా పర్యవేక్షక సిబ్బంది నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాణ యూనిట్ అదికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తు సౌకర్యాలు కల్పన పట్ల నిరంతరం ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా విభాగాల యూనిట్ అధికారులు పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు సౌకర్యాలను పర్యవేక్షిస్తూ తగు చర్యలు చేపడుతుండాలన్నారం.

సౌకర్యాలు మెరుగుపరచడాన్ని ఆయా అధికారులు రోజువారి కార్యక్రమముగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా సిబ్బంది అందరి కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. భక్తులకు సేవలందించే, శివసేవకులకు ఈ విషయమై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమములో స్వయంగా తానే ఆయా అంశాలపట్ల కినిసీవకులకు అవగాహన కల్పించడం ఇరగుతుందని కార్యనిర్వహణాదివారి వారు పేర్కొన్నారు. దేవరాయల వారు రూపొందించిన ఎస్ అనుసరించి ఆయా ఏర్పాట్లన్నీ ఏకర్యంగా ఉండాలన్నారు. సౌకర్యాల కల్పనలో సిబ్బంది ఎవరూ కూడా కాలపత్యం వహించకూడదన్నారు. తరువాత జరువురు అధికారులు పలువురు దక్తులతో ముఖాముఖగా సంభాషించి దేవస్థానం కల్పిస్తున్న వసతి, దర్శరం ఏర్పాట్లు అన్నప్రసాదవితరణ, పారిశుద్ధం మొదలైన అంశాల గురించి భక్తులు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఈ విషయమై భక్తులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశాడు.

## ఆర్డీవో కార్యాలయం నుంచి ఎంఆర్ పల్లి సర్కిల్ వరకు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

### డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం జిల్లా కలెక్టర్ మత్తు మానండి.. జీవితాన్ని గెలవండి జిల్లా కలెక్టర్ సమాజంలో నుంచి డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనం అందరం కృషి చేస్తాం ఎస్పీ హర్షవర్ధన రాజు ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద మానవహారంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

తిరుపతి, చీఫ్ బ్యూరో జూన్ 26 పల్లె వెలుగు : డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమాల నిర్వహణ భాగంగా ఆర్డీవో కార్యాలయం నుంచి ఎమ్మార్ పల్లి సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్. రజిని, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సి ముని కృష్ణ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత జిల్లా కోసం మనమందరం కృషి చేద్దాం అని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారు జూన్ 26వ తేదీన మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి నుంచి విముక్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని, ఈరోజు పిల్లలందరిని ర్యాలీలో భాగస్వామ్యం చేశామని తెలిపారు. యువత ఈ మధ్యకాలంలో ఎక్కువమంది డ్రగ్స్ బారిన పడుతున్నారని అని అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ లేని సమాజ రహిత జిల్లాగా డ్రగ్స్ రహిత సమాజ ఆంధ్రప్రదేశ్ గా అవ్వాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన అని తెలిపారు. మనలో చైతన్యం రావాలి ఎన్నో కుటుంబాలు డ్రగ్స్ బారిన పడి వాళ్ల కుటుంబమే కాకుండా ఇతరుల కుటుంబాలు కూడా డ్రగ్స్ బారిన పడుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని కావున ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడి ఇతర నేరాలకు పాల్పడుతూ .. మహిళల మీద కూడా అనేక విధాలుగా నేరాలు పాల్పడుతున్నారని అన్నారు.

ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా మనమందరము ఉద్యమంలా కృషి చేయాలని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సమాచారాన్ని అందరికీ తెలిసేలా మనమందరము భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. డ్రగ్స్ యొక్క ప్రభావం సమాజం మీద ఏ విధంగా ఉంటుంది సమాజం నుంచి నిర్మూలించేలా ఏ విధంగా కృషి చేయాలనేది పాఠశాల, కళాశాలలో పోలీసు శాఖ, ఇతర శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు. మనమందరము భాగస్వామ్యం అయి దృఢ సంకల్పంతో డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అందరి చేత డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరా చారి, అదనపు కమీషనర్ చరణ్ తేజ రెడ్డి, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## నూతన మండల కన్వీనర్ గా ఈ కృష్ణమూర్తి



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 26: మండల నూతన అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేవగానపల్లి ఈ కృష్ణమూర్తి నియమించబడ్డారు. గతంలో మాజీ ఎంపీపీ గా, మాజీ వైస్ ఎంపీపీ గా, గతంలో రెండు సంవత్సరాలు కన్వీనర్ గా, గత హాస్పిటల్ కమిటీ చైర్మన్గా, గత బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా పార్టీకి సుదీర్ఘకాలం సేవ చేసిన ఘనత ఉన్నది. ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యత అప్పగించిన పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, ఎంపీ పార్థసారథి కు, నియోజకవర్గ శాసనసభ్యులు రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కు, మాజీ కన్వీనర్లకు, సీనియర్ నాయకులకు, ముఖ్య నాయకులు ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బూత్, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్స్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు, డీలర్ సంఘం అధ్యక్షులు, డీలర్లు, పార్టీ అనుబంధ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నూతన మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# నల్లాల బావి నీరును స్వంతానికి వాడుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలి.



## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.

**కేసముద్రం, జూన్ 26(పల్లె వెలుగు** గ్రామానికి రావలసిన మంచినీటిని రానివ్వకుండా, నల్లాల బావి నీటిని స్వంతానికి వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేసముద్రం మున్సిపల్ కమిషనర్ కు గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాకు చెందిన బాదావత్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు గ్రామంలోని సమస్యలను వివరిస్తూ పూర్వం నుండి గ్రామానికి చెందిన ప్రభుత్వ బావిని మంచినీటి కోసం ఉపయోగిస్తున్నారని, కొద్ది నెలల క్రితం సబ్ స్టేషన్ తండ మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న మరణించిన నెల రోజుల నుండి సబ్ స్టేషన్ తండాకు చెందిన గుగులోతు స్వాతి నల్లాల బావిపై విద్యుత్ మోటార్ అమర్చుకొని బావినీటిని తన స్వంతానికి వాడుకుంటూ గ్రామస్తులకు మంచినీటిని రాకుండా అడ్డుకుంటున్నది. ఏ అధికారి వెళ్లిన బావి దగ్గరికి రాకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. గ్రామానికి చెందిన వాటర్ మ్యాన్ నీరు పెట్టడానికి బావి దగ్గరికి వెళితే ఆ బావి తన స్వంతమని, అతనిని దుర్భాషలాడుతూ బయటకు వెళ్తావా లేదా అంటూ బెదిరిస్తుందని తెలిపారు. గ్రామంలో మంచినీటి కొరకు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని గమనించి ఆమెపై తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు.



# హమాలీ కార్మికుడి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సహాయం.



**కేసముద్రం, జూన్ 26(పల్లె వెలుగు** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుడు ఈనెల 10న అకాల మరణం చెందాడు. తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ హమాలీ కార్మికుడు ఆది యాకయ్య కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం మార్కెట్ ఆవరణలో ఐదువేల ఆర్థిక సాయాన్ని యాకయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ చిదిరాల వసంతరావు, ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారపు శ్రీధర్, తెలంగాణ హమాలి అండ్ మిల్ విల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మిట్ట గడుపుల వెంకన్న, బండి రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలంటు వంటా వార్పు నిర్వహించిన రైతులు.





## తహశీల్దార్ జి.వివేక్ కి వినతి పత్రం అందజేత.

**కేసముద్రం, జూన్ 26( పల్లె వెలుగు** నారాయణపురం గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నారాయణపురం గ్రామ రైతులు వంట వార్పు నిర్వహించి, తహశీల్దార్ జి వివేక్ కు వినతిపత్రం అందజేశారు. నారాయణపురం గ్రామ మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాలలో జూన్ 2021 లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1633 ఎకరాలు సాగుభూమిగా తెల్చి 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు,

తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు కాలయాపన చేస్తూ పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిశీలించి గ్రామ భూ సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిచో రైతులందరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నూతన భూభారతి చట్టంలో తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని దేశానికి అన్నం పెట్టే రైతన్న అనాధగా మారే పరిస్థితి ఎదుర్కొంటుందని, గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు, రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రభుత్వం పథకాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, కొయ్యగూరి రాంరెడ్డి, జాటోత్ వెంకన్న, బానోత్ భాష, గుగులోత్ లక్ పతి, బానోత్ శంకర్, ధరంసోత్ శ్రీను, దారావత్ వీరన్న, ధరావత్ మాత్రు, జాటోత్ రమేష్, గుగులోత్ శంకర్, ఇస్లావత్ సురేష్, గుగులోతు వెంకన్న, ధారావత్ బీమా, ధారావత్ దేవా, ధారావత్ రమేష్, జాటోత్ సరిత, బానోతు రంగమ్మ, బానోత్ కమల, ధరావత్ కౌసల్య, ధరావత్ కమలమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.



**కేసముద్రం, జూన్ 26(పల్లె వెలుగు ):** జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ కోళ్ల శివ మాదిగ, కో ఇన్చార్జ్ అశోక్ మాదిగలు పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహబూబాద్ జిల్లా ఇన్చార్జ్ కోళ్ల శివ మాదిగ, కో ఇన్చార్జ్ అశోక్ మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దె నిర్మించి జెండా పండుగ చేయాలని, గ్రామాలలో పండుగ వాతావరణం తెచ్చేలా నిర్వహించాలని, సీనియర్ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, నూతన నాయకత్వంతో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలెపాక నాగరాజు మాదిగ, మంద సాయి బాబా, జల్లే యాకాంబ్రం మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ, జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిట్టగడుపుల యాకయ్య మాదిగ, గద్దల యాకస్వామి, కోరుకొండపల్లి గ్రామ అధ్యక్షులు కరుణాకర్, కేసముద్రం గ్రామ విలేజి ఉపాధ్యక్షులు పందుల శ్రీను మాదిగ, గాంధీపురం ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిద్దుదాం...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం.**

**డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన...**

**కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు .**

**రాజ్ విహార్ నుండి కలెక్టరేట్ వరకు కొనసాగిన భారీ ర్యాలీ .**

**డ్రగ్స్ వద్దు... జీవితమే ముద్దు అనే బ్రౌచర్స్ ను ఆవిష్కరణ చేసిన డిఐజి , కలెక్టర్, ఎస్పీ.**

**ర్యాలీలో ప్లకార్డులతో అవగాహన కల్పించిన పోలీసులు, విద్యార్థులు.**

**కర్నూలు పల్లె వెలుగు** .గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, నగర మేయర్ బి.వై.రామయ్య తదితరులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపియస్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలలో మాదకద్రవ్యాల నియంత్రణకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండటంవల్ల ఒత్తిడి లాంటి పరిస్థితులు ఉండేవి కాదని, ప్రస్తుతం చిన్న కుటుంబాల వల్ల, తల్లిదండ్రులు ఉద్యోగాలు చేయడం వల్ల, ఒంటరి తనంతో మానవ సంబంధాలు దెబ్బ తిని, యువత ఇలాంటి అలవాట్లకు లోను అవుతున్నారని తెలిపారు. మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు దృఢంగా ఉంటే ఇలాంటి అలవాట్లకు ఆస్కారం ఉండదని డిఐజీ అభిప్రాయపడ్డారు. 1960లో రాష్ట్రంలో గంజాయి సాగు మొదలైందని, విశాఖపట్నం, గోదావరి ప్రాంతాల్లో శిలోన్ నుంచి వచ్చిన తమిళ కార్మికులు వారి వెంట తెచ్చుకున్న గంజాయి విత్తనాల తో ఈ సాగు మొదలైందని డీఐజీ తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని డీఐజీ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...1989 నుండి న్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంజరుపుకుంటున్నామన్నారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి డ్రగ్స్ మహమ్మారిని నాశనం చేయకపోతే, మానవాళి మొత్తం నాశనం అయిపోతుందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు.. డ్రగ్స్ వాడకం వల్ల తాత్కాలిక ఆనందం మాత్రమే లభిస్తుందని, ఒత్తిడి వల్లో లేక ఆనందం లభిస్తుందనో డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.. గతంలో చదువుతో పాటు మనసుకు ఉల్లాసం కలిగేలా ఆటలు, సంగీతం ఇలాంటి ఏదో ఒక వ్యాపకం ఉండేదని, ప్రస్తుతం అలాంటివి లేకుండా చదువు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు ఒత్తిడి కిలోన ఇలాంటి అలవాట్లకు లోనవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ లో కానీ క్రీడల లాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తే దురలవాట్లకు లోను కాకుండా ఉంటారని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.. ఇందులో భాగంగా మాదకద్రవ్యాలను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన తీసుకురావడం,మాదకద్రవ్యాలు సేవించే వారికి రిహాబిలిటేషన్, చికిత్స అందించడం కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ప్రతి నెలా మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, శాశ్వతంగా బోర్డులను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞను రాయించడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సరఫరా వినియోగంపై నిఘా ఉంచడం జరుగుతోందన్నారు ఎక్కడైనా మత్తుపదార్థాల సాగు, వినియోగం లాంటివి తెలిసినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.. మత్తు పదార్థాల బారిన పడకుండా, మంచి నడవడికను అలవర్చుకోవాలని కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులు యువతకు సూచించారు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ కోరారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వ్యసనాన్ని మొగ్గలోనే త్రుంచి వేయాలని సూచించారు. పెద్ద పెద్ద నేరాలు కూడా చేస్తారన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారికి రిహాబిలిటేషన్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించి కౌన్సిలింగ్ చేసి వారిని మాదక ద్రవ్యాల వినియోగం నుండి బయటకు తీసుకుని వచ్చి ఆరోగ్యవంతులను చేస్తామని తెలియజేశారు. సమావేశాన్ని ఉద్దేశించి కేర్ కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ , స్ఫూర్తి రిహాబిలిటేషన్ శివ శంకర్ , సైకియాట్రి స్ట్ డాక్టర్ చైతన్య కుమార్, విద్యార్థినులు జయశ్రీ , సాహితీ , నయోమిక లు మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన జరిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ కు అలవాటుపడి, వ్యసనంగా మారిన వారికి కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఓపి 30 లో హెల్త్ పరంగా ట్రీట్ మెంట్ చేసి, కౌన్సిలింగ్ చేసి బాగు చేస్తారని సైక్రియాటిక్ డాక్టర్ చైతన్య కుమార్ తెలిపారు.




## డాక్టర్ రాజం రెడ్డి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 26** కడప డిఎం అండ్ హెచ్ ఓ గా నిధులు నిర్వహించి , ప్రొద్దుటూరు మండలం రాజుపాలెం , అన్నమయ్య జిల్లా రాజంపేట తదితర ప్రాంతాల్లో , రోటరీ సంస్థల్లో కూడా తన విధులు , సేవలు నిర్వహించిన డాక్టర్ రాచం రెడ్డి గోపాల్ రెడ్డి (84) అనారోగ్యంతో మృతి చెందారు. ప్రొద్దుటూరు మండలం హౌసింగ్ బోర్డు లోని టివిఆర్ స్కూల్ సమీపంలో ని ఆయన స్వగృహానికి మృతదేహాన్ని హైదరాబాదు ఆసుపత్రి నుంచి వారి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు... ఈరోజు పదిన్నర గంటల ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు...

## మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి



**ఆళ్లగడ్డ (చాగలమర్రి )ప్రతినిధి జూన్ 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పోలీస్ సర్కిల్ పరిధిలోని చాగలమర్రి పట్టణంలో ఈ ఏడాది మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోనే కుల మతాలకు అతీతంగా చాగలమర్రి పట్టణంలో మొహరం పండుగను దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా జరుపుకుంటూ రావడం జరుగుతున్నదని సీ.ఐ తెలిపారు. ఈ ఏడాది కూడా మొహరం పండుగను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. పండుగ ఉత్సవాలు ముగిసేంతవరకు 2 మొబైల్ పార్టీలను ఏర్పాటు చేసినట్లు సిఐ మురళీధర్ రెడ్డి వివరించారు.

## తిరుమలకు కాలినడకన ఆర్ల నాగ శ్రీనివాసులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 26 పల్లె వెలుగు** 2024 శాసనసభ ఎన్నికల్లో ఆళ్లగడ్డ నుండి భూమా అఖిల ప్రియ ఎమ్మెల్యేగా గెలిస్తే కాలినడకన తిరుమల కి వస్తానని శ్రీ వెంకటేశ్వరస్వామి కి మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో ఆళ్లగడ్డ నుండి భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాడు తిరుమల వెంకటేశ్వర స్వామికి ఇచ్చిన వాగ్దానం మేరకు, ఎమ్మెల్యేగా భూమా అఖిలప్రియగెలిచి సంవత్సరమైనా సందర్భముగా నేడు మొక్కుబడి తీర్చేందుకు ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకుడు ఆర్ల శ్రీనివాసులు గురువారం నాడు తిరుమలకు కాలినడకన బయలుదేరారు. ఈ సందర్భంగా ఆర్ల శ్రీనివాసులకు టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి వీడ్కోలు పలికారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com